Regd. No. H NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 25-7-75

RAVI INSTITUTE
OF COMMERCE
(Regd. by the Govt. of A.P.)
Estd: 1970
Muttaraju Gopalarao St.
NELLORE.

Offers best coaching in Shorthand for Rs 8/- only per month as a special case to the candidates who Join on or before 10-10-75.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 30

నిర్మల
పళ్ళపొడి 5 పైసల పొట్లం పాకింగుకొరకు సెల్లార్ పేపరుకు బదులు గ్రీస్‌ప్రూఫ్ పేపరు మార్పు బడినది 3 రంగులకు బదులు ఒకేరంగు మార్చబడినది.
గమనించండి
నిర్మల నట్ పౌడరు
మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని
నెల్లూరు (ఫోను: 795, 796)

ముఖ్యమంత్రి దారితీస్తున్నాడు- కాంగ్రెస్ ముఖ్యులు అనుసరిస్తారా?



(మా రాజకీయ పరిశీలకుడు)

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు దారి తీశారు; ఆదారిన కాంగ్రెస్ వాదులు, ముఖ్యంగా పదవులు అధికారాలు నెరపే కాంగ్రెస్‌వాదులు నడవగలరా? అవును, కాదు అని చెప్పలేని ప్రశ్నయిది

భూపరిమితుల చట్టంక్రింద తనవద్ద అదనంగా మిగిలేభూమిని ఆగస్టు 15 తేది స్వాధీనం చేసుకోవలసిందిగా శ్రీ వెంగళరావు అధికార్లను ఆదేశించారు. ఈలోగా దానికి అవసరమైన చర్యలు తీసుకొని, ఆనాటికి స్వాధీనపెట్టుకో వలసిందిగా కోరారు. తనవద్ద 50, 60 ఎకరాలు అదనపుభూమి వుండవచ్చునని వెంగళరావు గారి అంచనా. భూపరిమితులకు సంబంధించి ముఖ్యమంత్రి కొన్ని వివరాలకూడా యిచ్చారు. నెలకు 50 వేల దరఖాస్తులను అధికార్లు పరిష్కరిస్తారట. రాష్ట్రంలో మొత్తం రెండున్నర లక్షల దరఖాస్తులు వస్తు వున్నాయి. అంటే ఇవన్నీ పరిష్కారం కావడానికి దాదాపు ఐదారుమాసాలు పడుతుందన్నమాట. అదనపుభూమి తేలడానికి, అది స్వాధీనం చేసుకోడానికి, పంపకం జరపడానికి కనీసం సంవత్సరమైనా పట్టవచ్చు. ముఖ్యమంత్రిమాత్రం తన అదనపు భూమిని ఇప్పుడే తీసుకోమంటున్నారు; పరిహారంకూడా తీసుకోనంటున్నాడు. మొత్తానికి వెంగళరావు నాయకుడుగా, ప్రభుత్వాధినేతగా ఆదర్శమని, అన్నివిధాల తగినవాడని రుజువుచేసుకుంటున్నారు


కాంగ్రెస్‌వాళ్ళకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బరువాగారూడా శ్రీముఖం అందజేస్తున్నాడు. ఆగస్టు 15 తేది లోగా మీమీ భూకమతాల వివరాలు తెలియజేయండి అంటూ. ఈ తాఖీదును ఎంతమంది ఖాతరు చేస్తారో మరి!

ఇటువంటి విషయాలు కాంగ్రెస్‌వాళ్ళ గొంతుల్లో పచ్చివెలక్కాయగా వుంటాయి. నీతులు, ఆదర్శాలు తప్ప, ఇంకేమి చేయమన్నా చేస్తారు. వారు దశాబ్దాలుగా అన్నిరకాల అపభ్రంశపు పనులకు అలవాటైపోయినవారు, ఒక్కసారి దారికి రావడమంటే సులభమైన పనికాదు. కొరడాతీసుకొని వురికితే, ఖబడ్దార్ అని భయపెడితే ఫలితం వుంటుందేమో చూడాలి. ప్రధాని గడిచిన అత్యయికస్థితి ప్రతిపక్షాలవారిని దారికి తేవడానికేకాదు, కాంగ్రెస్‌వాళ్ళను కూడా సరైనదారిలో పెట్టడానికి ఉద్దేశించి వుంటుంది. రాజకీయవాదులు సక్రమ మార్గంలో పడితే, దేశస్థితి బాగుపడుతుంది.

భూ పరిమితుల చట్టాలు ఇంతకాలం నీరుకారిపోతున్నాయంటే శాసనకర్తలో, అమలుజరిపే వారిలో చిత్తశుద్ధి, కృతనిశ్చయము లేకపోవడమే ప్రధాన కారణం. కోర్టుల ప్రతిబంధకాలుకూడా వుండినాయనుకోండి! ఇప్పుడు అదికూడా తొలగింది. ప్రభుత్వం ఏ పనిచేయాలనుకున్నా అడ్డంలేదు; నిరాటంకంగా చేసేయవచ్చు. చేయాలి; అంతే! ఈసారి ప్రధాని చేయించగలదనే ఆశించవచ్చు.

కాంగ్రెస్‌వాదులు పరోపదేశపండితులైపోయారు; చెప్పు ఆదర్శాలు వల్లించే ప్రబుద్ధులైపోయారు; మాట ఒకటిగా చేత ఒకటిగా అలవాటైపోయారు. లేకుంటే ఈ సీలింగులు రావణాసురుని కాష్టంగా ఇంతకాలం కాలవలసినవా? చాలామంది తమ తమ స్వంత కమతాలు సర్దుబాటు చేసుకున్నారు; చట్టానికి దిక్కుమాలే నమ్మకం కల్పించుకుని, పాతికెకరాలకు దగ్గర

—కొరవ 7 వ పేజీలో



జననం : 1911 మరణం : 20.7.75

పరమ పూజ్యులైన

శ్రీ కలవకూరు వెంకటరెడ్డి

(కె. వి. ఆర్)

20-7-75 ఆదివారం స్వర్గస్థులైనారు

●

వారి ఉత్తరక్రియలు

30-7-75 తేది బుధవారం వారి స్వగృహమున జరుగును.
బంధుమిత్రులెల్లరు తెలుసుకొనగోరెదము

భార్య

కలవకూరు చంద్రశేఖరరెడ్డి	కలవకూరు సుబ్బారెడ్డి
సూరిశేఖరరెడ్డి	శేషారెడ్డి
దయాకరరెడ్డి	రాఘవరెడ్డి
కుమారులు	సోదరులు

కె. వి. సుబ్బారెడ్డి – మస్తానమ్మ; జి. భాస్కరరామరెడ్డి – రత్నమ్మ;
బి. రాధాకృష్ణారెడ్డి, ఇందిరమ్మ; వి. దశరథరామరెడ్డి – సాంబవ్వమ్మ;
వి. చంద్రమోహనరెడ్డి – జమున; కె. ప్రభాకరరెడ్డి – యమున.

కుమార్తెలు. అల్లుళ్లు.



శ్రీ ఎస్. ఖాదర్ బాబావలి

(పొదలకూరు గేటువద్ద)
దర్గామిట్ట - నెల్లూరు-3.

శ్రీ సాయి బాబా మహిమవలన ప్రశ్నలు చెప్పెదరు. స్వగృహములలో లోటుపాట్లవలన, గ్రహాలవలన సంతానంలేక బాధపడువారికి, పెండ్లికాని యువతీ యువకులకు, వశీవులం, మనుష్యులు పరారైనవారికి వెంటనే ప్రశ్న వలన పైన కనపరచినవారికి కోరికలను తృప్తిపొందింపగలము. అనేక రకముల యంత్రములున్నవి. కావలసినవారు స్వయంగాగాని, ఉత్తరముల ద్వారా గాని సలహా పొందవచ్చును.

వేపపిండి ఎరువు

పైరు పంటలకు శ్రేష్ఠమైన వేపకాయల, గింజలపిట్టు ఎరువు మావద్ద లభించును.

50 కేజీల ధర (బస్తాతోటి) రు. 15 లు

కావలసినవారు యీ క్రింది అడ్రసున విచారించగలరు.

ఇండియా ఆయిల్స్ అండ్ ఫర్టిలైజర్సు కార్పొరేషన్

సవలాక్‌తోట — నెల్లూరు-2

ఫోన్ నెం. 780 మరియు 790.

జూనియర్ కళాశాల - వింజమూరు

నెల్లూరుజిల్లా

నిర్వహణ: శ్రీ హరిహర ఎడ్యుకేషనల్ సొసైటీ

(రిజిష్టర్డు)

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు 29-7-75 వరకు పంప వచ్చును.

1) ప్రిన్సిపాల్, అర్హతలు: ఎం. ఏ. I లేక II తరగతులు, కనీసము మూడుసంవత్సరముల జూనియర్ లెక్చరరుగా బోధనానుభవము

2) ఇంగ్లీషు, తెలుగు, కామర్సు, సివిక్సు, ఎకనామిక్సు సబ్జక్టులలో జూని యర్ లెక్చరర్లు.


అర్హతలు:- ఎం. ఏ. I లేక II తరగతి. ఆయా శాఖలలో కలిగి యుండవలెను. 8-8-75 న జరుగు ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

గమనిక:- దరఖాస్తు గారి జిల్లా విద్యాశాఖాధికారిగారికి పంప వలెను.

సెక్రెటరీ,

శ్రీ హరిహర ఎడ్యుకేషనల్ సొసైటీ,

వింజమూరు, నెల్లూరుజిల్లా



సింగర్ కంపెనీవారి

మెరిట్ కుట్టుమిషన్లు

వాయిదాల పద్ధతిమీదగాని, రొఖమునకుగాని దొరకుతాయి

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి, నెల్లూరు.

PHONE 1212

Guarantee SALES and SERVICE.

జమీన్‌రైతు

శ్రీ రాక్షస నామ సంవత్సర ఆషాఢ బహుళ విదియ
25-7-1975 శుక్రవారం

గ్రామీణ పరపతి

చిన్నకారు రైతులు, హరిజనులు గిరిజనులు తదితర బలహీనవర్గాల ప్రజల పరపతి సౌకర్యానికి గ్రామీణ బ్యాంకులు నెల కొల్పగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తన ఇరవైసూత్రాల ఆర్థిక ప్రణాళికలో ప్రకటించింది. తదనుగుణంగా బ్యాంకుల స్థాపనకు చర్యలు తీసుకుంటు న్నట్లు, పథకం సిద్ధమవుతున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రమ్మణ్యం చెప్పుతున్నారు.

ఈ గ్రామీణ బ్యాంకుల స్వరూప స్వభావాలేమిటో, వాటి పరిమితి ఏమిటో, విధాన మేమిటో వివరాలు యింకా వెల్లడికాలేదు. అవి సహకార రంగంలో వుంటాయో, వాణిజ్య బ్యాంకులుగా వుంటాయోకూడా తెలియడంలేదు. గ్రామీణ రైతాంగం పరపతినేకాక, యితరవర్గాల ప్రజల ఋణ సౌకర్యాన్ని సైతం ప్రస్తుత బ్యాంకులు చూస్తున్నవి. జాతీయబ్యాంకులు భూమి అభివృద్ధికి, వ్యవసాయ ఖర్చులకు అప్పులిస్తున్నవి. అంతేకాదు స్వయంవృత్తులవారి కెందరికో ఋణాలు మంజూరు చేస్తున్నవి. వెనుకబడిన, బలహీనవర్గాల ప్రజలకు ప్రత్యేక పథకాలక్రింద, తక్కువ వడ్డీలతో పరపతి కల్గిస్తున్నవి. ఇవికాక భూమితనఖాబ్యాంకులు, సహకార పరపతి సంఘాలుకూడా గ్రామీణప్రజల పరపతి అవసరాలను కొంతకొంత తీరుస్తున్నవి. కొత్తగా నెలకొల్పబడబోయే గ్రామీణ బ్యాంకులు భిన్న దృక్పథంతో, విభిన్న విధానంతో సేవచేయగలవేమో చూడవలసివుంది.

ఇప్పుడు జరుగుతున్న బ్యాంకుల పరపతి సౌకర్యం పరిమితమనే చెప్పాలి. ఆస్తి వున్నవాడికి, హామీవున్నవాడికిమాత్రమే బ్యాంకులు అప్పులు యివ్వగలుగుతున్నవి; అవి లేనివారికి, సహాయం అందుతున్నా, చాలకొద్దిగానే వుంటుంది. అదీకాక ఈ బ్యాంకుల అప్పులు పెద్దవారికి, పలుకుబడిగలిగినవారికే ఎక్కువగా అందుతున్నాయికాని, పేదవాడి, బలహీనుడి ముఖం చూడడం లేదనే అపవాదువుంది. జాతీయ బ్యాంకు లిచ్చిన అప్పుల మొత్తాలచూస్తే, కలిగినవాడికే అత్యధికభాగం చెందినట్లు తేలగలదనే వాదన వుంది. ఇక సహకార సంస్థల సంగతి తెలిసిందే. వ్యక్తులు వర్గాలు, స్వార్థాలు స్వాహాకారాల తప్ప, సమష్టి దృష్టి సువిశాల దృక్పథం వుండవు. సాధారణంగా సహకార సంఘాలు ఆస్తిపాస్తులున్నవారిచేతిలోనే వుంటాయి; అందువల్ల వాటిసేవకూడా ఆ తరగతి వారికే లభిస్తుంది. వీటన్నిటినిబట్టి నేడున్న బ్యాంకుల దృక్పథాన్ని, విధానాన్నిమార్చి వాటిని బలహీనవర్గాలవారికికూడా అందుబాటు చేయడమో, లేక నూతన మార్గంలో కొత్తబ్యాంకులను నెలకొల్పడమో అవసరమవుతుంది. కాని అశేషమైన ప్రజలకు ఎన్ని బ్యాంకులైతే సరిపోతాయి, ప్రభుత్వం ఎన్ని బ్యాంకులను పెట్టగలుగుతుందనే ప్రశ్నవుంది. ఇది ముఖ్యమైన విషయమే

అసలు ప్రస్తుతం వున్న బ్యాంకులు, లేక పెట్టబోయే బ్యాంకులవల్లనే గ్రామీణప్రజల పరపతి అవసరాలు తీరుతాయా? బ్యాంకులు ప్రజలఅవసరాలు తీర్చగలుగుతాయా? ప్రయివేటు వడ్డీ వ్యాపారుల కంటే, బ్యాంకులు ప్రజలకు అనువు-

మేము - మీరు

విద్యార్థి ఎన్నికలను నిషేధించాల్సిందే!

విద్యార్థిసంఘ ఎన్నికలపై మీ సంపాదకీయం (జులై 11) ఆలోచనా ప్రేరకంగాను, అవసరం యోగ్యంగానూ ఉంది. రాజకీయ పార్టీల, వర్గాల, నాయకుల ప్రోత్సాహంతో, ధనబలంతో, అతిస్వార్థంతో, చిన్నసైజు అసెంబ్లీ ఎన్నికల మాదిరి జరుగుతున్న ఈ విద్యార్థి సంఘ యెన్నికలను నిషేధించడం తప్ప మరొక మార్గంలేదు. అది కొందరికి కష్టం కల్గించినా, అధిక సంఖ్యాకులకు మేలు చేకూరుస్తుంది.

ఈ ఎన్నికలవల్ల విద్యార్థుల్లో కుల, వర్గ ద్వేష వైషమ్యాలు పెరిగిపోతున్నాయి; ప్రశాంత వాతావరణం కల్లోలితమవుతోంది. ఒక్కోసారి వివికారణంగా కక్షలు పెరగడం, తగాదాలకు దారితీయడం, తత్ఫలితంగా కాలేజీలు మూతపడడం, విద్యార్థులు చదువులు కోల్పోవడం చూస్తున్నాం. ఈ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనే విద్యార్థులు చాలా కొద్దిమందే అయినా, వారిమూలంగా అధిక సంఖ్యాకులు నష్టపడక తప్పడంలేదు.

విద్యార్థులను కీలుబొమ్మలుచేసి ఆటలాడుకునే రాజకీయ నాయకులు, దానికరాని కి తాము చేస్తున్న కీడు యేమిటో గుర్తించడం అవసరం.

నెల్లూరు —ఎస్. ప్రవీణ్‌కుమార్

★

బిచ్చగాళ్ళను ప్రోత్సహించవద్దు!

నెల్లూరు అన్నదానలో వైరాగుల అమానుషకృత్యాన్ని కళ్ళకు కట్టేట్టు వ్రాశారు (జులై 18). ఎక్కడెక్కడి బో నెల్లూరికి బిచ్చగాళ్ళు, వైరాగులు దిగుమతి అవుతున్నారంటే, అందుకు వాళ్ళను నిందించి లాభంలేదు. ప్రయాణఖర్చులు లేవు, తిండిఖర్చులేదు; పైగా అది వాళ్ళ 'వృత్తిధర్మ'మై పోయింది!

దక్షిణాది రాష్ట్రాలను పోలిక చేస్తే, కేరళలో ఈ బిచ్చగాళ్ళ బెడద యెంత అరుదో, ఆంధ్రప్రదేశ్‌లో అంత ఎక్కువ. తిరుపతివంటి పుణ్యక్షేత్రాల్లోనేగాక ఇతర నగరాల్లోకూడా బిచ్చగాళ్ళ సంఖ్య విపరీతంగా ఉంది. ముఖ్యంగా నెల్లూరు తమిళనాడుకు సమీపంలో వుండడంవల్ల, బియ్యం, సారా వగైరా దొంగవ్యాపారాలకు అనువుగా వుంది బిచ్చగాళ్ళవేషంలో నానారకాల మనుషులూ నెల్లూరు వీధి దాటి జరుపుతున్నారు. వీళ్ళద్వారా ఎందరైనా బడాస్వాములు దొంగవ్యాపారాలు సాగిస్తున్నా ఆశ్చర్యంలేదు.

మనలో దయాగుణం ఎక్కువ. దానాలుచేస్తే పుణ్యం అని మననమ్మకం. కంటి గుడ్డికి భిక్షం పెట్టాల్సిందే కనీ పని పాటా చేసుకోగల్గికూడా సోమరితనంతో బిచ్చమెత్తేవాళ్ళను ప్రోత్సహించడం సమాజానికి కీడుచెయ్యడమే! అల్లా బిచ్చగాళ్ళ వల్లనే దొంగతనాలు దోపిడీలు పెరుగుతున్నాయి.

కష్టపడేవాళ్ళను బిచ్చగాళ్ళుగా తిరగనిస్తున్నారు. వాళ్ళు బజార్లమీదపడి బాటసార్లను నానాహైరాణా పెడుతున్నారు. ఈ బెడద తగ్గడానికి స్థానిక అధికారులు చర్యతీసుకోవాలి.

బిచ్చమనేదొక వృత్తిగామారిపోయింది. దాన్ని నిరుత్సాహపరచడం మన విధి; సమాజానికి మేలు.

మద్రాసు —ఎస్. ఆర్. రెడ్డి

—రాజు 12 వ పేజీలో

లంగా వుంటాయా? ఈ ప్రశ్నలు తార్కాణంగా వేసుకోవలసినవికావు. జరగలేదని కొద్దిమంది వడ్డీ వ్యాపారులను మినహాయిస్తే, గ్రామాలలో అప్పుసప్పులిచ్చేవారు అంత కఠినాత్ములుగా, కండకడుపు కోరేవారుగా వుండరు. గ్రామాలలోని ఋణదాతల-ఋణగ్రహీతలమధ్య సంబంధం కేవలం అప్పుకు సంబంధించేవుండదు; మనిషికి మనిషికి మధ్యవుండే సంబంధం వారిమధ్య వుంటుంది; కలిసిమెలిసివుండే వారు కాబట్టి మొగమోటం, సానుభూతి, అవగాహన వుంటాయి. అప్పుతీసుకున్న వాడి స్థితి యిచ్చినవాడికి ప్రత్యక్షంగా తెలుస్తుంది; వాడి అవసరాలు అవస్థలు అతనికి తెలుస్తాయి. దుస్థితిలోవున్నవాడిని బాధించలేడు; నిజంగా ఇవ్వలేనిస్థితి అయితే గొంతుమీద కూర్చోలేడు; మరీ మొండిబాకీ అయితే తప్ప కోర్టుకెక్కలేడు. మూడేళ్ళకాదు, మూడుమూడేళ్ళపాటు ప్రామిసరీనోట్లు చెల్లుబడిగా, తిప్పిరాయించుకోడం జరుగుతుంటుందంటే, ఋణదాత - ఋణగ్రహీతల సంబంధం కేవలం అప్పుకే పరిమితం కానందువల్లనేనని మా అభిప్రాయం. వేధించుకుతినే వడ్డీ వ్యాపారులు పల్లెల్లో లేనేలేరనికాదు; వడ్డీ వ్యాపారమే ప్రధానమైనవారూ లేరనికాదు; కాని అటువంటివారు చాలతక్కువ. బ్యాంకులకు సంబంధించి ఈ సౌకర్యం, వెసులుబాటు తక్కువ. గడువు, గ్యారంటీలుతప్ప బ్యాంకులకు మనిషి, మనిషిస్థితి తెలుసుకునే వీలులేదు.

వడ్డీరేటుకు సంబంధించికూడా—ప్రయివేటు వడ్డీవ్యాపారులు వడ్డీలు పెంచింది నిజమే; కాని బ్యాంకులుకూడా తక్కువేమీ పెంచలేదు. చక్రవడ్డీలు గుంజే ప్రయివేటు వ్యాపారులు కొందరున్నారు కాని; అందరూ ఆ విధంగా చేయరు. బ్యాంకులు మాత్రం చక్రవడ్డీలు కట్టడమే కాకుండా అపరాధపు వడ్డీలుకూడా వసూలు చేస్తున్నాయి.

ఇదంతా యేకరువు పెడుతున్నామంటే ప్రయివేటు వడ్డీ వ్యాపారాన్ని సమర్థించి, బ్యాంకుల సౌకర్యాన్ని వ్యతిరేకించడం కాదు. పల్లె ప్రజల సౌకర్యానికి నెలకొల్పబడే బ్యాంకుల దృక్పథము, విధానము నేటి వాణిజ్య బ్యాంకులవలె వుండ కూడదు. అవి నేటి బ్యాంకులకంటే, ప్రయివేటు వడ్డీవ్యాపారుల కంటే సులభతరంగా, సౌకర్యయుతంగా, పేద మధ్య తరగతివర్గాలకు కల్పతరువులుగా, హితకాములుగా వుండాలి. అది నొక్కి చెప్పడమే మా వుద్దేశ్యం.

ఇదీ నెల్లూరుజిల్లా-

16 లక్షల జనాభా- 1050 గ్రామాలు, 7 టౌన్లు- 100 చ. కి. మీటర్లకు ఒక వైద్యశాల- 37 శాతం గ్రామాలకు విద్యుత్తు, 38 శాతం గ్రామాలకు రోడ్డు సౌకర్యం- సాగుభూమి 9 లక్షల 56 వేల ఎకరాలు- 4 లక్షల 62 వేల ఎకరాల బంజర్లు

రెండు నెలలక్రితం ఆం. ప్ర. ప్రభుత్వం వారు విడుదలచేసిన '1971 నెల్లూరుజిల్లా సెన్సెస్‌హ్యాండ్‌బుక్' ఆధారంగా మనజిల్లా రూపురేఖా విలాసాలు, జనాభా లెక్క పక్కలు, విద్య వైద్యాది సౌకర్యాలు, గ్రామాదుల స్థితిగతులు వగైరాలను స్థూలంగా పరిశీలిద్దాం. ముందుగా ఒకమాట చెప్పాలి- ఈ సెన్సెస్‌బుక్ ప్రభుత్వోద్యోగులు ముక్కు దీర్చుకున్నట్లు తయారుచేసింది. ఇందులో నూటికినూరు

1971 లెక్కలు

పాళ్ళు సమగ్రమైన సక్రమమైన సమాచారం ఉంటుందనుకోడానికి వీల్లేదు. ఐతే -ఏమాటకామాటే చెప్పుకోవాలి- ఈసారి జనాభా సేకరణ చక్కని పద్ధతిలోనే జరిగింది. ఉద్యోగులకొక ప్రశ్నావళి యిచ్చి ఇళ్ళకుపంపారు. అసలు ఇళ్ళకే పోకుండా, వివరాలు సేకరించకుండా, కళ్ళుమూసుకుని అవ్రతం పూరించివేసిన మహానుభావులు అరావుగా వుండకపోరు కానీ, మొత్తమ్మీద సేకరణ దాదాపుగా సమగ్రంగానే జరిగిందని చెప్పవచ్చు.

ఏమైతేనే -ఇప్పట్లో మనకు సెన్సెస్ బుక్‌ను మించిన అధికారిక ఆధారంలేదు రాబోయే తరాల చరిత్ర పరిశోధకులకూ ఇదేకదా ఆధారం!

మరొకమాట - ఇది 1971 సెన్సెస్. ఈ నాలుగేళ్ళలో జిల్లాలో ఎంతో మార్పు వచ్చింది; అంకెల స్వరూపాలు ఎంతగానో మారిపోయాయి. మిగతా విషయాలు వదిలేసినా, జనాభా పెరుగుదలలోనైనా ఈ నాలుగేళ్ళలో మనం ఎంతో అభివృద్ధి సాధించాంకదా. ఇవన్నీ 1971నాటి లెక్కపక్కలన్న విషయం దృష్టిలో వుంచుకొవాలని మనవి.

...

నెల్లూరుజిల్లా వైశాల్యం 13 వేలా 58 చదరపు కి. మీ; జనాభా 16 లక్షలా 9 వేలా 617. అందులో పురుషుల సంఖ్య 8 లక్షలా 10 వేలా 701; స్త్రీలు 7 లక్షలా 98 వేలా 916.

జిల్లాలో మొత్తం 1099 గ్రామాలున్నాయి. వాటిలో 49 నిర్వాసిత గ్రామాలు. ఏడు టౌన్లున్నాయి. అవి- నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, కావలి, కోవూరు.

నిర్వాసిత గ్రామాలుపోను మిగతా 1050 గ్రామాల జనాభా 13 లక్షల 55వేలా 820 ఏడుటౌన్ల జనాభా 2లక్షలా 53వేలా 797.

ఎక్కువ గ్రామాలున్న తాలూకా సూళ్ళూరుపేట; 159 గ్రామాలున్నాయి. మిగతా తాలూకాల గ్రామాల సంఖ్య ఇది: గూడూరు 136, వెంకటగిరి 188, నెల్లూరు 121, ఉదయగిరి 117, ఆత్మకూరు 112, రాపూరు 108, కోవూరు 87, కావలి 82.

బుల్లి బుల్లి పల్లెలెక్కువ శాతం గూడూరు సూళ్ళూరుపేట తాలూకాల్లో వున్నాయి. 200 కు తక్కువ జనాభాగల గ్రామాలు గూడూరు తాలూకాలో 28, సూళ్ళూరుపేట తాలూకాలో 29 ఉన్నాయి

10 వేల జనాభామించిన గ్రామాలు జిల్లామొత్తమ్మీద మూడేవున్నాయి. 5-10 వేల మధ్య జనాభాకల్గిన గ్రామాలు 25 వున్నాయి. ఇవి ఎక్కువగా కావలి కోవూరు తాలూకాల్లో వున్నాయి వెయ్యికి మించిన జనసంఖ్యగల గ్రామాలు 679, వెయ్యి రెండువేలమధ్యవున్న గ్రామాలు 276 మన జిల్లాలో వున్నాయి

ఇక తాలూకా వారీగా జనాభా లెక్కపక్క ఇది:

నెల్లూరు తాలూకా-3 లక్షలా 83 వేలా

—తరువాయి 11 వ పేజీలో

ఉన్నాలూరు-

పూలమాల స్వీకరించని విద్యామంత్రి మండలికి అభినందనమాల

విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణరావు గారికి హైదరాబాదులో 50వ జన్మదినోత్సవం జరుపబోతున్నారంటే నాకు ఆశ్చర్యం వేసింది. కృష్ణరావుగారికి చాల 'అలెర్జీ'లున్నాయి; అందులో పొగడ్తలు, సన్మానాలు, సత్కారాలు. అటువంటివారు ఈ సన్మానానికి ఒప్పుకున్నారా అనేదే ఆశ్చర్యం. ఆయన ఒప్పుకొని వుండరు; అందరూ కలసి నిర్బంధంగా ఒప్పించి వుంటారని సరిపెట్టుకున్నాను. అదీగాక నిర్వాహకులు దానికి సన్మానమని పేరు పెట్టలేదు; అభినందన అన్నారు కృష్ణరావుగారు సమాధానపడటానికి ఇదికూడా ఒక కారణంగా వుంటుంది.

అందరిని సన్మానించిన మనిషి. తప్పించుకు దామన్నా వదలిపెట్టనిమనిషి. తాను సన్మానింపబడటానికి విముఖుడు కావడమేమిటి? కృష్ణరావుగారిలోని విశేషము, వ్యక్తిత్వము అదే. ఆ విశేషలక్షణమే అందరినుండి కృష్ణరావును వేరుచేసి చూపుతుంది.

కృష్ణరావుగారిని గూర్చి ఈ శీర్షికక్రింద నేను రెండేళ్ళక్రితం వ్రాయడం జరిగింది ఈ రచయితకు ఆయన అప్పుడు అపరిచితుడు. దూరంనుంచే ఆకర్షింపబడి వ్రాసిన నాలుగుమాటలు అవి. ఇప్పుడు కాస్త పరిచితుడు; ఎదురుబడి పెదవి విప్పడమేకాని పదినిముషాలపాటు ఆయనతో మాట్లాడిందిలేదు. అసలు ఆయన మాటకారి కాడేమోననిపిస్తుంది; మాటలను కూడా

యథార్థవాది

పొదుపుగా వుపయోగపెట్టే మనిషేమోనని పిస్తుంది. ఇటీవల తెలుగుమహాసభల సందర్భంలో 'జమీన్‌రైతు'ను సన్మానించడానికి అతిథిగా నెల్లూరు వచ్చారు; వేదికమీద పక్కన కూర్చుంటే ఒకటి రెండు పొడి మాటలతో పలకరించడంతప్ప, వృధా ప్రసంగంలేదు. మంత్రిత్వ భేషజంతో మాట్లాడకుండడం కాదు, మితభాషిత్వమే అది. కృష్ణరావుగారు వాగాడంబరుడుకాదు, కార్యశూరుడు- నిస్సందేహంగా!

లేకుంటే ప్రపంచంలోని తెలుగువారందరినొక వేదికమీదకు చేర్చడం సామాన్య

—తరువాయి 8 వ పేజీలో

ఆంధ్రరాష్ట్రం అవసరంలేదని ఐదవ జిల్లాకాన్ఫరెన్సులో గాదె రాఘవరావు వాదన!

ఈ వారం మరిరెండు నెల్లూరు జిల్లా కాన్ఫరెన్సు ను గురించి క్లుప్తంగా ముచ్చటించుకుందాం-

ప్రతి సంవత్సరం క్రమంతప్పకుండా మూడేసి రోజులు జరుగుతూ-వచ్చిన ఈ కాన్ఫరెన్సులు 1913లో రెండురోజులకే పరిమితమయ్యాయి. డిసెంబరు 20, 21 తేదుల్లో గూడూరులో జరిగిన ఐదవ జిల్లా కాన్ఫరెన్సుకు జిల్లాలో ప్రముఖులనదగిన వారం

70 ఏళ్లనాటిమాట
– గోపాలకృష్ణ –

దరూ హాజరయ్యారు. కానీ ఎందువల్లనో అంత ఉత్సాహకరంగా, ఉత్తేజవంతంగా జరగలేదీ కాన్ఫరెన్సు.

ఐదవ జిల్లాకాన్ఫరెన్సు ఆహ్వానసంఘాధ్యక్షుడు పెళ్లేటి పెంచలరెడ్డి;సభాధ్యక్షుడు గాదె రాఘవరావు. పెంచలరెడ్డి స్వాగతోపన్యాసం ఫరామామూలన్నట్టే సాగింది; ప్రత్యేకంగా చెప్పుకోదగిన అంశాలేవీ లేవు విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవల్సిన చర్యలు, గ్రామీణాభివృద్ధికి పంచాయితీల యేర్పాట్లు, వ్యావసాయికాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన పథకాలు వగైరాలను గురించి ఆయన ముక్తసరిగా ప్రస్తావించాడు. కలిగిరి, వీరన్నకనుమలు, కాగొల్లు, కరేటి చెర్వుల మరమ్మత్తు; ఉప్పుటేరు, పంబలేరు, స్వర్ణముఖి ప్రాజెక్టుల నిర్మాణాలను గూర్చి ఈ జిల్లాకాన్ఫరెన్సు ప్రారంభమైనప్పట్నుంచీ మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పెడచెవిని పెడ్తూందని ఆయన విమర్శించాడు.

తర్వాత సభాధ్యక్షుడు గాదె రాఘవరావు మొదలెట్టుకోవడమే ఆంధ్రోద్యమం గురించి ప్రస్తావించి, కర్ర విరక్కుండా పాము చావకుండా మాట్లాడాడు ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం అవసరమా కాదా అనేది చర్చించదగిన అంశమే అయినా, ఇప్పట్లో తొందరపడాల్సినంతటి ఆవశ్యకతేమీ లేదని; తక్షణమే ఆంధ్రరాష్ట్రాన్నేర్పరచాలని ఉద్యమం లేవదీయడం తెలిసితెలిసి అంధకారంలోకి దుముకడమే అవుతుందని; తమిళులనుండి విడిపోవడం యిప్పట్లో శ్రేయస్కరం కాదని ఆయన వాదించాడు.

మర్నాటి సమావేశంలో తీర్మానాల ప్రతిపాదనలు, చర్చలు వగైరాలు జరిగాయి. వెంకట్రామయ్యారు, ఎ. ఎస్. కృష్ణారావు, ఒంగోలు వెంకటరంగయ్య, మాడభూషి నరసింహాచార్యులు, ఒట్టా స్వామయ్యారు, బెజవాడ పట్టాభిరామరెడ్డి, వేమారెడ్డి రంగారెడ్డి, ఒబ్బేటి సుబ్బారావు, కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి, పి లక్ష్మీనరసారెడ్డి, పట్టిగ బలరామరెడ్డి, అబ్దుల్

—తరువాయి 11వ పేజీలో

పినాకిని సూపర్‌మార్కెట్ అవతరించి అర్నెల్లు కావస్తున్నది. మా స్వీయచరిత్ర తాలూకు కొన్ని సిత్రాలు మీముందు వుంచవలసిన తరుణం ఇది.

ఈనెల 15తేది సాయంత్రం కె. వి. ఆర్. పినాకిని సూపర్‌మార్కెట్‌కు వచ్చాడు. ఎందుకోమరి? మామూలు కల్లాకపటంలేని చిరునవ్వుముఖంలో రెండుసార్లు అలా కలియతిరిగి తృప్తిగా వెళ్ళిపోయాడు. అంతే. మళ్లీరాలేదు. రాడు. శాశ్వతంగా వెళ్ళిపోయాడు.

మరణవేదిక నెక్కటోతూ ఆరోజు కె. వి. ఆర్. పినాకినిని చూడడానికి ఎందుకొచ్చిపోయినట్లు? చాలామందికి తెలియకపోవచ్చు, తెలుసుకోవలసిన పెద్దవిషయమూ గాకపోవచ్చు. యువకులుగా దారిగానక శ్రమిస్తూ పినాకిని సూపర్‌మార్కెట్ సంకల్పం ఒకస్వప్నంగా మమ్మల్ని వేధిస్తున్నదశలో- మామూలు కష్టజీవిగా జీవితాన్ని ప్రారంభించి పైకొచ్చిన వ్యక్తిగా శక్తిగా ఆయనమీద అపారమైన గౌరవం వుండటంతో ఆయనచేత పినాకినికి శంకుస్థాపన చేయించాము. ఒకవిధంగా తాను వెలిగించిన దీపం అని భావించాడేమో, ఆయన ఆనాడు మృత్యుమందిరానికి పోతూ కడసారి పినాకినిలో మరీ కలియతిరిగిపోయాడు.

పినాకిని స్వీయచరిత్రలో కె.వి.ఆర్. అధ్యాయం!

అతిసామాన్యుడుగా, ఒక బస్సుడ్రయివర్‌గా, బండమనిషిగా జీవితాన్ని ప్రారంభించిన కె. వి. ఆర్. ఈ పాతికేళ్లలో కోట్లకధిపతి కాగలిగాడు. ఒక చిన్నసైజు సామ్రాజ్యాన్ని సంపాదించిపోయాడు. ఒకవ్యక్తిగానే కాదు, శక్తిగారాణించాడు. తనకు చేతనైన పరిధిలో సామాన్యులెందరినో చేతికెముక లేనిరీతిగా ఆమాయికంగా ఆదుకొన్నారు. ఆదరణీయులయ్యారు. జిల్లాచరిత్రలో కలిసిపోయారు. అందుకే ఆయన అస్తమించిన క్షణాన ఆయన చూపెట్టిన శ్రమైక మార్గానికి పినాకిని కుటుంబ సభ్యులుగా పునరంకితం చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

—పినాకిని కుటుంబం



కల్లాకపటం ఎరుగని కె. వి. ఆర్.

ఎక్కడ మనుషుల్లో కష్టపడి పనిచేసే తత్వమున్నదో అక్కడ కె వి ఆర్, ఆత్మ ఉంటుంది.

'కో-2' సపోటా రకం ఎకరాకు 5 వేలరూపాయల ఆదాయాన్నిస్తుంది!

మనదేశములో ముఖ్యమైన ఫలవృక్షములలో సపోటా ఒకటి. సపోటావండ్లను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ రాష్ట్రములలో పండించుచున్నారు.

మేలైన సపోటా రకములలో ఇటీవల 'కో-1' అనే సంకర సపోటా రకము కోయంబత్తూరులోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయముచే విడుదలచేయబడినది. ఈ కొత్త సపోటా రకమును క్రికెట్‌బాల్, లాంగ్‌ఓవల్ అనే రెండు సపోటారకములనుకలిపి రూపొందించారు. 'కో-1' సపోటారకములో లాంగ్‌ఓవల్ రకపు నాణ్యత, ఎక్కువ కాపుకాచే లక్షణములు, క్రికెట్‌బాల్‌లోని పెద్ద పరిమాణము వున్నాయి.

'కో-1' రకం సపోటా 'క్రికెట్‌బాల్' రకం సపోటారకముకంటె పెద్దదిగావుండి సగటున 125 గ్రాముల బరువు వుంటుంది. 'కో-1' రకం సపోటామొక్కను నాటిన నాలుగుసంవత్సరములలో కాపు ప్రారంభమౌతుంది. ఏడాదికి సుమారు 40 కి. గ్రా. 250 పండ్లు కాపునిస్తుంది.

హైబ్రిడ్ ఆవు!

వంటల్లోనేకాదు, పశువుల్లోకూడా హైబ్రిడ్ ప్రవేశించింది. ఇక మనుషులే కొరవ!

అమెరికన్ బ్రౌన్- ఇండియన్ గిర్ జాతుల సంకరంతో 'ఉషా' అనే కొత్త ఆవుజాతి వచ్చింది. పుట్టిన 22 నెలలకే మొదటిఈత యీనింది; తర్వాత 8 నెలలకు రెండవ ఈత యీనింది. పాలుకూడా తక్కువ కాదు; రోజుకు సరాసరి 7½ లీటర్లు. మహారాష్ట్రలోని మహాత్మా ఫూల్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ దేవతా ఆవు సృష్టి జరిగింది.

సంవత్సరంలో రెండు ఈతలు యీనే ఆవుజాతి ప్రపంచంలో ఇదే!

కో-2 రకం సపోటా

'కో-2' అనే కొత్త సపోటా రకమును 1972లో విడుదలచేశారు. ఇది సుమారు 30 సంవత్సరములుగా మన దేశములో పండించబడుతున్న 'బారామసి' అనే సపోటారకము నుండి రూపొందించబడినది. ఈ సపోటా పీడాపి పొడుగునా కాదినా, ప్రధానమైన కాపు నవంబరునుండి మార్చివరకూ వుంటుంది. ఇది సగటున ఏడాదికి 380 కి గ్రా కాపు కాస్తుంది.

సపోటా మొక్కలను దాదాపు అన్ని రకముల నేలలలోను పెంచవచ్చును ఇవి నేల ఆమ్ల, క్షారగుణములను రెండింటిని కొంతవరకు తట్టుకొనగలవు.

—కొరవ 10 వ పేజీలో

జీలుగ- దీనివల్ల హెక్టారుకు 80 కి. గ్రా. నత్రజని సరఫరా అవుతుంది

క్షారభూములలో మంచిపంటలు పండించుటకు పచ్చిరొట్ట ఎరువు ఎంతో మంచిదని తెలిసింది. పచ్చిరొట్ట ఎరువు మొక్కలకు కావలసిన పోషకపదార్థములను సరఫరా చేయుటయేగాక, నేల భౌతిక గుణములను మార్చి, మంచిపంటలు పండుటకు దోహదము చేస్తుంది.

క్షారభూములకు జీలుగు

పచ్చిరొట్ట ఎరువులన్నిటిలోను ఉప్పు నేలలకు జీలుగు మంచిదని తెలిసింది. జీలుగు రొట్టలో ఎక్కువ కాల్షియం వుండుటయేకాక, దానికసము ఎక్కువ ఆమ్లగుణము కలిగివుంటుంది. వర్షాభావమునకు నీటి ముంపునకు పచ్చిరొట్టనిచ్చే ఇతర మొక్కలకంటె జీలుగు బాగా తట్టుకొని ఎక్కువ క్షారగుణము కలిగిన నేలలలోకూడా బాగా పెరుగుతుంది.

రసాయనిక ఎరువులకు బదులుగా పచ్చిరొట్ట ఎరువు

ఇటీవల రసాయనిక ఎరువుల ధర విపరీతముగా పెరుగుటచే ఈ ఎరువులకు బదులుగా పచ్చిరొట్ట ఎరువులనువాడి మంచి ఫలితములు సాధించుటకు కర్నాల్‌లోని సాయిల్ సెలినిటీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు కొనసాగుతున్నాయి.



నత్రజని సరఫరా

ఏ పచ్చిరొట్ట ఎరువునూ వేయని నేలలోనూ, జీలుగరొట్టను వరుసన్న నేలలోనూ వరిపంటను పండించి చూడగా జీలుగరొట్టను వరుసన్న నేలలో పండిన వంట, హెక్టారుకు 80 కి. గ్రా. నత్రజనినిచ్చే రసాయనిక ఎరువును వేసిన నేలలో పండిన పంటతో సమానమైనట్లు కనుగొనబడింది. దీనినిబట్టి ఎక్కువ పంటను పండించుటకు, నత్రజని ఎరువును పొదుపు చేయుటకు పచ్చిరొట్టఎరువు ఎంత ముఖ్యమైనదో స్పష్టమౌతుంది.

—కొరవ 10 వ పేజీలో

ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారంతో పంట దిగుబడులు 20% మరియు అంతకు మించి పెరుగుతాయి.

పంటలకు నత్రజని, భాస్వరము పొటాష్ మొదలయిన బృహత్ పోషక పదార్థాలు ఎంత ముఖ్యమో, సూక్ష్మ పోషకపదార్థాలు కూడ అంతే ముఖ్యమని ప్రపంచమంతటా వ్యవసాయ సంస్థలు జరిపిన పరిశోధనల వలన తేలింది.

భారత దేశంలోనికి పొలాలకు సూక్ష్మ పోషక పదార్థాలు అవసరం.

భారతదేశంలో ఇంచుమించుగా అన్ని రాష్ట్రాలలోని పొలాలూ ఏవో కొన్ని అత్యవసరమైన సూక్ష్మ పోషక పదార్థాల కొరత కలవే. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్, ఆంధ్ర, మహారాష్ట్ర, పంజాబులలో జింక్ చాలినంత లేదు.

ఎగ్రోమిన్—శాస్త్రీయంగా నిరూపించబడిన భారతదేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.

ఇక, భారతదేశంలోని రైతులు ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరు మొక్కల పోషకాహారాన్ని వాడి, వారి పొలాలలో ఏర్పడిన కొరతలను భర్తీ చేసుకోవచ్చు.

అనేకమయిన శాస్త్రీయ పరిశోధనల ద్వారా రూపొందించబడిన ఈ ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం,



ఆకులపై వాడేందుకు ఉపయోగించే స్ప్రే. దీనిలో, అనేక మూల పదార్థాల కొరతల భర్తీ కావడానికి ముఖ్యావసరమైన సూక్ష్మ పోషక పదార్థాలు ఉండవలసిన పాళ్ళలో ఉన్నాయి.

ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారాన్ని వరుస తప్పకుండా, సరియైన రీతిలో వాడడంవలన పంట దిగుబడి 20% గానీ అంతకుమించిగానీ పెరుగుతుంది. అంతేగాకుండా అది మీ పైరు పచ్చని ఆకులతో రూపొంది, త్వరత్వరగా ఎదిగి, మేలైన రీతిలో పెరగడం ప్రారంభించి పత్తిందుకు తోడ్పడుతుంది.

® రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

త్వరితమైన మేలైన ఫలితాల కోసం—ఎగ్రోమిన్ ఛిలేటెడ్ చేయబడింది.

ఎగ్రోమిన్ ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం, అమెరికా మరియు యూరప్ దేశాలలో వాడబడుతున్న సూక్ష్మ పోషక పదార్థాలలాంటి మాత్రీకరణగల



ఛిలేటెడ్ ఎగ్రోమిన్ మామూలు సూక్ష్మ పోషకపదార్థం

ఒకే ఒక సూక్ష్మ పోషక పదార్థం. ఎగ్రోమిన్ ఛిలేటెడ్ చేయబడింది. అందువల్ల, సూక్ష్మ పోషక పదార్థాలు నీటిలో కరిగి తద్వారా మొక్కలకు తిన్నగా అందుతాయి. అంతేగాకుండా, దీని లోగల కడదేపే మరియు వ్యాపించెందే పదార్థాలవలన ఎక్కువగా వృథాగాకుండా మొక్కలచే గ్రహింపబడటం జరుగుతుంది. తెగుళ్ళనాశనులు మరియు ఇతర ఎగ్రోకెమికల్స్‌తో పాటు ఎగ్రోమిన్‌ను కూడ స్ప్రే చేయవచ్చును.

తక్కువ ఖర్చులో కనీసం 20% ఎక్కువ దిగుబడి

సుమారుగా రూ. 35/- ఖరీదు చేసే 1 కిలో ఎగ్రోమిన్ ప్యాక్ రెండు ఎకరాలకు చాలు. దీనిని మూడుసార్లు స్ప్రే చేయడం సరియైన పద్ధతి. ఇది ధాన్యపు పంటలు, నూనెగింజలపైర్లు, నారపంటలు, మసాలా మరియు సుగంధ ద్రవ్యాలపైర్లు, పండ్లు, తోటపంటలు కొరకు చేర్చేరు, ప్రత్యేకమైన మాత్రీకరణంలో, 1 కిలో ప్లాస్టిక్ ప్యాకెట్లలో దొరుకుతుంది.



ఒక కిలో ప్యాక్

ఇంకా వివరాలు కావాలంటే ఈ దిగువ చిరునామాకు దయచేసి వ్రాయండి:
పరిస్ ఎగ్రో-కెట్ ఇండస్ట్రీస్ ప్రై. లి.,
పి.బి. బాక్సు నం. 9117,
బొంబాయి 400 093.

ఎగ్రోమిన్®—తక్కువ ఖర్చుతో పంట దిగుబడులను ఎక్కువ చేసే ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.

డిస్ట్రిబ్యూటర్లు:- మహాలక్ష్మి ఎంటర్ ప్రైజస్, ఓల్డు క్లబ్‌రోడ్డు - గుంటూరు-1.

వర్షాధారపు పత్తి- డై అమ్మోనియం ఫాస్ఫేటు ద్రావణం పిచికారీచేస్తే ఎక్కువపంట వస్తుంది!

వర్షాధారముతో పండించే ప్రత్తిపంటకు డైఅమోనియం ఫాస్ఫేటు ద్రావణమును మొక్కలపై పిచికారీ చేసినట్లయితే మంచి పంట పండినట్లు నిరూపింపబడినది. ఈ పద్ధతి చౌకమాత్రమేగాక, రైతులకు మంచి ప్రతిఫలం వుంటుంది.

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వుండి, తగిన మోతాదులో పోషకపదార్థములు, తేమ ప్రత్తిమొక్కలకు అందినట్లయితే మంచిపంట పండుటకు అవకాశము టుంది. మనదేశంలో 80 శాతం ప్రత్తిపంట వర్షాధారంపైననే పండింపబడుతోంది.

వర్షములు ప్రారంభించగానే చల్లిక

మనదేశములో ప్రత్తిని పండించే ప్రాంతములలో ఋతుపవన వర్షములు ప్రారంభమైన తరువాత సుమారు 75 రోజులకు నిలిచిపోతాయి. వర్షములు ప్రారంభంకాగానే చల్లిన ప్రత్తివిత్తనములు మొలకెత్తి, పెరిగి, వర్షములు నిలిచిపోయే సమయమునకు పూత ప్రారంభించేదశలో వుంటాయి. అయితే, వర్షాకాలంలో తగినంత నా బ్యక శక్తి లేకపోవుటచే ప్రత్తిమొక్కల పెరుగుదల అంతగావుండదు. అందుచేత ఎక్కువ ప్రత్తికాయలు ఏర్పడుటకు దోహదంచేసే ప్రధాన పోషక పదార్థములైన నత్రజని, భాస్వరం, పొటాషులను ప్రత్తిమొక్కలు గ్రహించలేకపోతాయి. ఇక, ప్రత్తిమొక్క పూత ప్రారంభించిన తరువాత పై పోషక పదార్థములను అతి స్వల్పంగామాత్రమే గ్రహించుతాయి నీటి పారుదల వసతివున్న ప్రాంతాలలోకూడా పూతపూచిన తర్వాత ఎరువులను వేయుట వలన ప్రయోజనం వుండదు.

ప్రత్తికాయలు ఏర్పడి, అవి పెరిగే సమయంలో ఎక్కువ పోషక పదార్థములు అవసరము ఎక్కువగావుంటుంది. అందుచేత ఈ పోషకపదార్థములను నేల ద్వారా కాక, మొక్కలపై చల్లుటద్వారా సరఫరా చేయుటవలన మంచిఫలితములువుంటాయి.

యూరియా ప్రయోగము. రొట్ట పెరుగుదల

యూరియా ద్రావణమును ప్రత్తిమొక్కలపై చల్లుటద్వారా ఎక్కువపంట పండించుటకై ఇటీవల అనేక ప్రయోగములు జరిగాయి. అయితే, దీనివలన మొదట అవి పచ్చిగంగులో ఎక్కువ ఆకులువేయుట తప్ప పంటలో పెరుగుదల కనిపించలేదు. ఈ యూరియాలోని నత్రజని ఆకులలో మాత్రమే నిలువవుండి ఎక్కువ పంట పండుటకు ఉపయోగించలేదు. సంతులితమైన పోషకపదార్థములను, ముఖ్యముగా నత్రజనిని, మొక్కలు ఉపయోగించుకొనలేకపోవుటచే ఎక్కువ పంటపండుటకు అవకాశము లేకపోయింది.

సంతులిత పోషకపదార్థములు

సంతులితమైన పోషకపదార్థములను సరఫరా చేయుటకై ప్రత్తిమొక్కలపై డైఅమోనియం ఫాస్ఫేటు ద్రావణమును చల్లి పరిశీలనలు కొనసాగించారు. తొలకరి వర్షములు కురియగానే ప్రత్తి విత్తనములను చల్లి, హెక్టారుకు 30 కి. గ్రా నత్రజని, 15 కి. గ్రా. సూపర్‌ఫాస్ఫేటు, 15 కి గ్రా. పొటాషునిచ్చే ఎరువులను వేశారు. చీమలు,

—కొరవ 10 వ పేజీలో

గూడూరు ఎల్. ఎం. బి. తిరుగా కమిటీ అధీనమైంది!

గూడూరు ఎల్. ఎం. బి. తిరుగా పాత కమిటీ చేతికే వచ్చింది. అంటే శ్రీ ఎద్దల వేణుగోపాలరెడ్డి అధ్యక్షత క్రిందకు, అంటే నల్లపరెడ్డివారి పెత్తనం క్రిందకే వచ్చిందన్నమాట.

అన్ని ఎల్. ఎం. బి. ల పాత పాలక వర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ, గూడూరు ఎల్. ఎం. బి. కమిటీని మాత్రం రద్దుచేసి, దానిని జూన్ 1 వ తేదినుండి సహకార శాఖోద్యోగి ఆధ్వర్యం క్రింద వుంచడం జరిగింది. దానిమీద పాత కమిటీవాళ్ళు హైకోర్టుకు పోయారు; ప్రభుత్వం తమ పట్ల వివక్షత చూపిందని, అన్ని బ్యాంకుల వలెనే తమ బ్యాంకి కమిటీ పదవీ కాలాన్ని కూడా పొడిగించాలని రిట్ దాఖలు చేశారు. హైకోర్టు పాత కమిటీకే బ్యాంకిని అప్పగించవలసిందిగా ఆదేశించింది. ఆ ఆదేశాన్ని కలెక్టరుగారికి స్వయంగా అందజేసి, కమిటీవాళ్ళు బ్యాంకును తమ హస్తగతం చేసుకున్నారు. ఇదీ సంగతి!

గూడూరు రాజకీయాలు ఈ విధంగా క్రిందమీదుగా గమ్మత్తుగా ఆసక్తికరంగా వుంటుంటాయి; మనం చూస్తుంటాము!

కడవడు నీళ్ళకోసం ప్రాణార్పణం!

తమ్మలతలపూరు అరుంధతీయ యువతి పెంచలమ్మ (15) 20 తేది నీళ్ళ కోసం మహాలక్ష్మి మైరాగనిలోకి పోయి, నీళ్ళు ముంచుకుంటూ కాలు జారి గనిలోపడి ప్రాణహానికి గురియైంది!

ఈగ్రామ అరుంధతీయులు నీళ్ళకోసం ఎంత దురవస్థలపాలవుతున్నది ఈ దుర్ఘటనవల్లనే తెలుసుకోవచ్చు. అరుంధతీయులు 100 కుటుంబాలవారున్నారు. కరవుపనుల క్రింద ప్రారంభమైన బావి త్రవ్వకం మధ్యలోనే నిల్చిపోయింది. గొట్టపుబావి నామకార్థంగా వేయడం జరిగిందికాని, కడవనీళ్ళుకూడా అరుంధతీయులకు అందలేదు; అసలు పైపులే అంతర్ధానమయ్యాయి. ఇక వీరికి మిగిలింది మైరాగనులే; వందల అడుగుల లోతులో వున్న గనుల సొరంగాలలోకి ప్రాణాలు తెగించిదిగి నీళ్ళు తెచ్చుకొని గుక్కతడుపుకోవడంతప్ప గత్యంతరంలేదు. వేళగాని వేళల్లో నీటికోసంపోయి పడడం, దెబ్బలు తగలడం పరిపాటైపోయింది. ఇటువంటి దుర్మరణంకూడా సంభవించింది.

ఈ వివరాలన్ని శ్రీ ఎ. రామకృష్ణయ్య వ్రాస్తున్నారు. ఆ అరుంధతీయుల ఈ దుస్థితిని ఆయన మొన్న మంత్రి శ్రీ మహేంద్రనాథ్ దృష్టికికూడా తెచ్చారు. నీటికరవుకు ఒక యువతి ప్రాణార్పణ తర్వాతనైనా వారికి సౌకర్యం కల్గించబడుతుందో లేదో చూడాలి!

జిల్లావార్తలు

వృత్తానికి గూడూరు సమితి మద్దతు

14 తేది శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి

—కొరవ 12 వ పేజీలో

గూడూరు ఆస్పత్రి 100 పడకలతో అభివృద్ధి చేయాలని మంత్రికి విజ్ఞప్తి

గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో స్వర్గీయ వి. నిమిచంద్ దుగార్ పేరుతో నిర్మించబడిన బ్లడ్ బ్యాంకుకు ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు 18 తేది ప్రారంభోత్సవం జరిపారు. 13 వేలు ఖర్చయిన ఈ భవనానికి దుగార్ కుమారులు తారాచంద్, మహావీర్ చంద్‌లు 7 వేలు, గూడూరు రోటరీ క్లబ్బు 2 వేలు ఇచ్చారు; కొరవ 4 వేలు ప్రభుత్వం భరించింది.

సభకు శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహిస్తూ, ఈ ఆస్పత్రిని 100 పడకలతో అభివృద్ధి చేయాలని, సర్జికల్ వార్డును వెంటనే ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. రోటరీ ప్రెసిడెంటు శ్రీ కళ్యాణయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. డి. ఎం. ఓ. శ్రీ బాబా మొహిద్దీన్ ఆస్పత్రి స్థితిని నివేదించారు.

రోటరీ గవర్నర్ గ్రూప్ రెప్రెజెంటటివ్ శ్రీ జి. డి. రెడ్డి ఒక ప్రతిపాదన చేశారు: ఆస్పత్రి పడకల సంఖ్యను పెంచేట్లయితే దాము దాతలనుండి నిధిని సేకరించి ఇవ్వగలమని చెప్పారు. మంత్రిగారు ప్రతి ప్రతిపాదన చేశారు – గూడూరు పౌరులు 2½ లక్షలు ఇస్తే, ప్రభుత్వం 5 లక్షలు వేసి, 50 పడకలతో ఆస్పత్రి అభివృద్ధిని చేపట్టగలమని చెప్పారు.

డాక్టరు రమణయ్య మంత్రికి ఆస్పత్రిని చూపించారు. డాక్టరు రాజశ్రీ వందన సమర్పణం చేసింది.

గూడూరు ఆస్పత్రి అలక్ష్యానికే పరిమితమైందికాదు. అది విరాలకే అది ఆధారం. పైగా కర్మిక ప్రాంతం. ఇంత ముఖ్యమైన ఆస్పత్రి ఎదుగుబొదుగు లేకుండా, శిథిలరూపంలో సాక్షాత్కరిస్తున్నది. 1913 లో మిలిటరీ ఆస్పత్రిగా ప్రారంభమైన ఈ ఆస్పత్రి ఆరవైఏళ్ళ

—కొరవ 11 వ పేజీలో

ఏసిసి పుష్కల్


నూతన గ్రాన్యులేటెడ్ రసాయనిక ఎరువు మీకు అత్యధిక పంటను యిచ్చుటకు ప్రత్యేకముగా తయారు చేయబడినది



తెలివైన సేద్యగానికి కోతల కాలం ఒక సంతోష సమయం. అతడు పంటను గురించి ముందుగానే ప్రణాళిక వేస్తాడు. నమ్మకము వుంది విత్తనము నాటును. అతడు ఏసిసి పుష్కల్ నుపయోగించి తన భూమికి కావలసిన సారాన్ని కలుగజేస్తాడు. అత్యంత పుష్కలమైన పొగాకు పంట దిగుబడికి, ఈ గ్రాన్యులేటెడ్ ఎరువు ప్రత్యేకముగా తయారు చేయబడినది. పొగాకు, మిరప, చెరుకు మరియు వరి దేనికైనా సరే, మీరు శాస్త్రయుక్తముగా తగు పాళ్లలో తయారు చేయబడిన పుష్కల్‌ను వాడండి. వాడుట చాలా సులభం. భూమిని సారవంతముగా చేస్తుంది.

పుష్కల్ గ్రాన్యూల్స్ వలన యితర ప్రయోజనములు:

● కర్తి లేదు ● ప్రతి గుప్పెడు సమాన పాళ్లలో కలుపబడినది ● కావలసిన మూడు ఎరువులు కలిపి ఒక్కటిగాను, ప్రతి పైరుకు అనుకూలమైన సమపాళ్లలో తయారు చేయబడింది ● మీరు ఏ ప్రదేశములోనైన వుంచవచ్చును—పొడి మిశ్రమ ఎరువుల వలె గాలికి ఎగిరిపోదు ● వర్షము వలన సారము తొలగిపోదు ● పంటకు నెమ్మదిగాను, క్రమ పద్ధతిలో ఎరువులను అందచేయును.



ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
వ్రాయుము:
సిమెంట్ మార్కెటింగ్ డివిజన్
(ఫెర్టిలైజర్ డిపార్ట్‌మెంట్)
పోస్ట్ బేగ్ నం. 15, రెహమాన్ బిల్డింగ్, 66౩, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ 3

ACC/F. 217-TEL

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

రాజమల్లు దాడి!

ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు - కొందరికి 'రాజమల్లు' ఆట-18 తేది నెల్లూరు పర్యటించలేదు, దాడిచేశాడు. టి. వ. అతిథి గృహంనుంచి యింకెక్కడికో పోతాడను కుంటే, ఉన్నట్టుండి పెద్దాసుపత్రికి మళ్ళించాడు కారు. ఆస్పత్రంతా కలయదిరిగాడు స్టాకు గిస్టు అన్నీ పట్టిచూశాడు. బియ్యం బాగలేవన్నాడు; ఫినాయిల్ పల్చగావుం దన్నాడు; మందులు సరిగ్గాలేవన్నాడు; ఉద్యోగులను యక్షప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసేశాడు. మొత్తంమీద పెదవి విరిచాడు, అసంతృప్తికనపర్చాడు. డాక్టర్లను సమావేశపరచి, పేదసాదలకు వైద్యసదుపాయం కల్గించాల్సిందిగా ఉద్బోధించాడు. సూపరింటెండెంటు టి. సరోజాక్షి తమ యిబ్బందులు చెప్పుకున్నారు; మంచినీళ్ల సరఫరా సగ్గాలేదని చెప్పారు; డాక్టర్లకు గృహవసతి కావాలన్నారు.

మంత్రిగారిది వట్టి తనిఖీ అర్భాటమేనా, లేక హాస్పిటల్‌కేదైనా సహాయం చేస్తాడో చూడాలి.

రాజమల్లు హాస్పిటల్ను హడలు గొట్టుంటే, సరిగ్గా అదేసమయంలో మెడికల్ విజిలెన్సు డి. ఐ. టి. థామస్ మందు అంగళ్ళను తనిఖీచేసేశాడు. ట్రంకు రోడ్డులోని సి. సి. సుబ్బరాయుడు ఫార్మసీని గంటా రెండుగంటలుకాదు, రెండురోజుల పాటు తనిఖీ చేశాడు. ఏమైనా దొరికిందో లేదో తెలియదు; అంతా రహస్యంగావుంచబడింది. ఫలితం వేచిచూడాల్సిందే!

మర్నాడు విజిలెన్సు సిబ్బంది స్టోన్ హవుస్‌పేట ఆయిల్ మిల్లుమీద పడింది. అప్పటికే గగ్గోలైపోయిందికదా, ఇంక ఎవరు దొరుకుతారు? షాపు స్టోరులో మాత్రం కల్తీనెయ్యి దొరికిందట. శ్రీశైలం గనవాళ్ళు తలవులే తెరవలేదట!

లా కాలేజి వార్షికోత్సవం-వైద్యకళాశాల ప్రస్తావన

నిన్న మొన్న పుట్టినట్లుంది, అప్పుడే యేడాది నిండింది మన లాకాలేజికి! 23తేది వి. ఆర్. కాలేజి ఆవరణంలో లా విద్యార్థి సంఘ ప్రథమవార్షికోత్సవం జరిగింది.

సభకు అధ్యక్షించిన మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి మెడికల్ కాలేజి గూర్చి ప్రస్తావించారు. నెల్లూర్లో వైద్యకళాశాలస్థాపనకు మంచి అనుకూలాలున్నాయని; మొదటి మూడేళ్ళకోర్సు ప్రారంభించడానికి అర్థిక సౌకర్యంకూడా అవసరం లేదని ఆయన న్నారు. ఆరోగ్యమంత్రితో హెచ్చరించారట; ఆయన కరయ్‌కర్ అన్నరట బ్రహ్మాండమైన ఆస్పత్రి వుంది; అందులో అన్ని విభాగాలూ వున్నాయి గట్టిగా ప్రయత్నిస్తే సాధించగలమనే ఆశ కల్గించారు వెంకటరెడ్డి. ఆయనే పూనుకోవాలి, సాధించాలి

లా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. బాల సుబ్రహ్మణ్యం వార్షిక సమీక్ష వింటుంటే, కాలేజి నిర్వహణ, విద్యార్థుల అభ్యున్నతి పట్ల ఆయన శ్రద్ధాసక్తులకు అద్దంపట్టింది. కల్గింది. జిల్లాజడ్జి శ్రీ బి. ఎల్. ఎన్. రెడ్డి మాట్లాడుతూ, లా కాలేజిని పాత పెద్దాస్పత్రి భవనాలకు మార్చడం బాగుంటుందని సూచించారు. కాని వి. ఆర్. హైస్కూలు మీద లా కాలేజికోసం గదులు తయారైపోయాయికదా! న్యాయశాస్త్ర పరిజ్ఞానానికి జీవితంలో ఎంతో ప్రాధాన్యం వుందని, శ్రద్ధగా చదువుకొమ్మని విద్యార్థులకు ఆయన సలహా యిచ్చారు.

విద్యార్థిసంఘాధ్యక్షుడు పి. పెంచలురెడ్డి స్వాగతించారు; కార్యదర్శి కె. నటరాజ రావు వందనాలు చెప్పారు. సభకు ముందు తేనీటివిందు, తర్వాత నాటకాల విందు; రెండూ ఒక్కమాదిరేవుండినాయి

బాబు వీడ్కోళ్లు

ఇది హెడ్‌కె బాబు వీడ్కోలు వారంగా ఉంది. ఆయనకు ఒకరోజు వీడ్కోలు వుండాల్సేకాని, ఇది వీడ్కోలు నెలకూడా అయ్యిందేమో! 19తేదీ సాయంత్రం టి. వ. నందనోద్యానంలో మొదలైన వీడ్కోళ్ళ పరంపర యింతదాకా ఆగలేదు. 27 తేది ఉదయం ఆయన రైలెక్కేదాకా, జిల్లా గెజిటెడ్ దాకా విందులు విడిచిపెట్టేట్టులేవు.

టి. వ. గార్డెన్సులో మేగోరే యేర్పాటు చేసిన విందుసభకు జిల్లాజడ్జి శ్రీ బి. ఎల్. ఎన్. రెడ్డి అధ్యక్షించారు. పాత, కొత్త డి. ఆర్. ఓ. లు-బాబు, రామచంద్ర పాల్గొన్నారు. మేగోరె, వేమారెడ్డి వెంకురెడ్డి, ఎల్. వి. కృష్ణారెడ్డి ప్రసంగించారు. బాబు తన రెండున్నరేళ్ళ పాలనను గద్దచూపుగా సమీక్షించారు. రామచంద్ర – స్మగ్లిగ్, లెవీ వగైరా విషయాల్లో నిర్మొహమాటంగా వ్యవహరిస్తానని హామీ యిచ్చారు.

22 తేది ఎమ్మెల్సీ శ్రీ రావగోపాల రెడ్డి గారి డిన్నర్లో విందిచ్చారు

23 తేది సర్వోదయ-కేంద్ర పాలకవర్గం బాబుకు టీ యిచ్చి సాగనంపింది.

24 తేది సాయంకాలం ఏర్పడిన్న మూడు టీపార్టీలు! 'వికాసం' తరఫున అకుల సుబ్రహ్మణ్యం తేనీటివిందు తర్వాత కళ్యాణమండపంలో నాలుగు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి టీపార్టీ దీన్ని 'మెయిల్' విలేకరి వల్లి సుబ్బారావు ఏర్పాటు చేశాడు. దుండి విశ్వనాథం, ఎస్. గోపాలకృష్ణయ్య, టి. రాజగోపాలరెడ్డి, ఇస్మాయిల్ ప్రభృతులు ప్రసంగించారు. తన తొందరపాటును కొన్ని పత్రికలు విమర్శించాయట బాబు పెద్ద రూపాయల ధాన్యం రిక్విజిషన్‌లో కాని, గూడూరు మైకా ముఖ్యంనుంచి రాయల్టీ రాబట్టడానికి ఐప్తు చెయ్యడంలో కాని తొందరపాటే మంచిదైందన్నారు.

తర్వాత వి. ఆర్. హైస్కూల్లో షెడ్యూల్డుకులాలలు, తరగతులు వగైరా వెనుకబడినవర్గ ఉద్యోగుల సంక్షేమ సంఘంవారి సభ; జాయింటు ఆసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఆర్. గణేశన్ అధ్యక్షించారు. సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకయ్య స్వాగతించాడు తమసంఘానికి, వెనుకబడిన కులాలవారందరికి బాబు

—తరువాత 7 వ పేజీలో

కె. వి. ఆర్. కన్నుమూశాడు!

కె. వి. ఆర్. కన్నుమూశాడు ఆరోగ్యంగా, పున్నామంగా వైద్యపరీక్షకని మద్రాసుపోయిన కె. వి. ఆర్. మళ్లీ తిరిగి రాలేకపోయాడు. ఆయన భౌతికకాయం మాత్రమే తిరిగివచ్చింది; అదే ఆయన అంతిమయాత్ర అయింది!

కె. వి. ఆర్. కు మూడునెలల క్రితం జబ్బుచేసింది. పక్షవాతం తలెత్తింది. మద్రాసుకుపోయి చూపించుకొనివచ్చాడు



తర్వాత పక్షవాతపు లక్షణాలే కనుపించలేదు; మామూలు ఆరోగ్యంతోనే వుండినాడు. మూడునెలల తర్వాత వచ్చిచూపించమన్నాడట మద్రాసు డాక్టరు. మొన్న 3 తేది ప్రయాణమయ్యాడు; తలాతేరా బాగలేదని ఇంట్లోవాళ్ళు అడ్డుపడ్డారు; ప్రయాణం మానుకున్నాడు. తిరుగా 16తేది బయలుదేరాడు; అష్టమని ఆపేసిందినా లక్ష్యపెట్టలేదు. కోలార్‌లో ఒక ఆయుర్వేద వైద్యుడున్నాడట; ఆయనంపేగరి నేరుగా కార్లో అక్కడకు పోయాడు అప్పటిరోజు తాను మందివ్వను పొమ్మన్నాడట ఆ డాక్టరు. అక్కడనుండి ఎలాగోతన మద్రాసు చేరుకున్నాడు. 17 తేది ఎంగేజ్‌మెంటు యిచ్చిన డాక్టరులేడు; ఇంకో డాక్టరువద్దకు పోయాడు, క్యూలో కూర్చున్నాడు. డాక్టరు తన ముందురోగిని చూస్తున్నాడు, తర్వాత తనను చూడాలి ఇంతలోనే కె. వి. ఆర్. కు జబ్బుచేసింది, తీవ్రమైన గుండెపోటు అన్నాడు డాక్టరు. ప్రక్కనేవున్న నర్సింగ్ హోంలో చేర్పించారు, చికిత్స చేశారు. మరురోజు విజయ హాస్పిటల్‌కు తరలించారు. కోలుకుంటాడనే ఆశతో వుండినారు; 19 తేది స్పృహపోయింది, వస్తుందన్నట్లు అనుకున్నారు. ఆ స్పృహ మరలా రాలేదు, 20 తేది రాత్రి 8-21 గంటలకు చివరి నిశ్వాసం విడిచేవరకు రాలేదు!

మరణ సమయంలో ఆయన భార్యాబిడ్డలు అందరూ చెంతనే వుండినారు. ఆయన భౌతికకాయం ఆ రాత్రే నెల్లూరుకు తీసుకురాబడి బంధుమిత్ర అభిమానకోటి ఆఖరి చూపుకోసం ఆయన యింటి ఆవరణంలో షామియానా కింద వుంచబడింది. ఎడతెగని జనప్రవాహం; కుల వర్గ లింగ హోదా భేదం లేకుండా వందలు వేలమంది ఆయన భౌతికకాయాన్ని చూశారు; పూలమాలలు వేశారు, అశ్రువులు రాల్చారు; నిశ్చేష్టులై నిలిచారు. ఆరోగ్యంగా వుండిన కె. వి. ఆర్. మరణించాడని ఆశ్చర్యంగా విచారంతో దిగ్భ్రాంతిచెందారు.

పుష్పాలంకృతమైన ట్రాక్టరు రథంపై కె. వి. ఆర్. భౌతికకాయపు వుత్సవం 21 తేది మధ్యాహ్నం 3 గంటలకు అంతిమ యాత్రకు బయలుదేరింది. చిన్నబజారు, సంతపేట, ట్రంకురోడ్డు మీదుగా టవునుకు మైలు దూరంలో వున్న వారి సమాధుల తోటకు వుత్సవం చేరడానికి మూడు గంటలసేపు పట్టింది. మున్సిపల్ వర్కర్లు బస్సులు, కార్లు, పాదచారులు – వుత్సవం దాదాపు అరమైలు నిడివిన వుండినదా అనిపించింది. తన ఇద్దరు సోదరులు, తన తనయుడు శాశ్వత విశ్రాంతి పొందిన చోటనే, వారి సరసనే, ఆ మందిరంలోనే కె. వి. ఆర్. సమాధి కాబడినాడు; ఆయన చిన్న కుమారుడు దయాకరరెడ్డి అంత్యక్రియలు జరిపాడు.

కె. వి. ఆర్. కు భార్య, ముగ్గురు కుమారులు, ఆర్గురు కుమార్తెలు, ముగ్గురు సోదరులు వున్నారు. ఒక కుమార్తె అమెరికాలోవుంది; సజీవంగా కళకళలాడుతుండిన తన తండ్రి రూపమే ఆమె స్మృతి పథంలో శాశ్వతంగా నిల్చిపోతుంది.

బస్ కార్మికుడుగా జీవితాన్ని ప్రారంభించిన కె. వి. ఆర్. బస్సుల యజమానియై లక్షలార్జించినా, అంతస్తు పెరిగినా గర్వాన్ని తెచ్చుకోలేదు, ఆడంబరాలను పెంచుకోలేదు, నమ్రతను విడలేదు, సుఖాలకు విలాసాలకు అలవడలేదు, వ్యసనాలకు గురికాలేదు-సామాన్యులకు సామాన్యుడుగానే, ఆ పాత కె. వి. ఆర్. గానే వుండినాడు. అందువల్లనే ఆ జనరంజకత; ఆ గౌరవాభిమానాలు. అకాల (మరణించే నాటికి ఆయన వయస్సు 64) మరణమే అయినా ఆయనది పరిపూర్ణ జీవితం. ధనిక దారిద్ర్యాలను, కష్టసుఖాలను అనుభవించి కాచి వడపోసిన జీవితం ఆయనది. పట్టిందల్లా బంగారమైన ధన్యజీవితం ఆయనది. బస్‌యజమానుల సంఘాధ్యక్షుడుగా, రంగనాథస్వామి ఆలయ ట్రస్టీగా, మునిసిపల్ కౌన్సిలరుగా పదవులనుభవించాడు అయినా జీవితాంతంలో ఆయనకు రెండు కొరతలు మిగిలిపోయాయి- తాను శాసనసభ్యుడిగా రాజకీయాల్లో అడుగిడిన తైలం ధర్మ అకాశకుసుమమే అయింది. తాను పుట్టిపెరిగిన సింహపురి ప్రథమ పౌరసత్వాన్ని మరణం శాశ్వతంగా దూరంచేసింది ఇవిరెండూ తప్ప, కొరత కోర్కెలేని జీవితం ఆయనది.

కె. వి. ఆర్. కేవలం సంపన్నుడు మాత్రమేకాదు; అందుకు దీటైన ఉదారుడు కూడా! బహుకుటుంబీకుడు, ఎన్నో బరువు బాధ్యతలు భార్యతకల్గివున్నవాడైనా, దానధర్మాల్లో ఎముకలేనిచెయ్యి అనిపించుకున్నాడంటే, పేదరికంలోని బాధలు ఎరిగినవాడు కావడమే కారణం, కె. వి. ఆర్. వద్దకెళ్ళి అడిగి లేదనిపించుకున్నవాడు అరుదు. ఈ చేత్తో యిచ్చింది ఆ చేతికి తెలియకుండా ఎన్ని సంస్థలకు విరాళాలిచ్చాడో లెక్కలేదు. ఎక్కడ, ఎవరికి ఆపదకల్గినా కె. వి. ఆర్. కొండంత అండగా వుండేవాడు.

తిప్పరాజువారిపేటలో తన సోదరుడి స్మృతిచిహ్నంగా స్కూలు కట్టించడానికి 25 వేలు విరాళం యిచ్చి, అది పూర్తికాకముందే వెళ్ళిపోయాడు కె. వి. ఆర్! దిక్కూమొక్కూలేని చావుచచ్చే నిర్భాగ్యులకోసం రెండు 'శవ వాహనా'లను ఏర్పాటుచేసి, సొంత ఖర్చులతో వాటిని నిర్వహించాడు. ఒక్కోనెలలో వాటిఖర్చు వెయ్యిరూపాయలు కూడా అయ్యేదట!



కె. వి. ఆర్. అంతిమ యాత్ర: ఉత్సవంలో ముందున్న పూలరథమే ఆయన శవ వాహనం.

కె. వి. ఆర్. విద్యాసంపన్నుడు కాకపోయినా, చివరిరోజుల్లో ఆయన సాహిత్యాభిమానియైనాడు; శాశ్వతంగా నిలిచిపోయే మంచిపని చేసిపోయాడు నెల్లూరులో తిక్కన స్మృతిచిహ్నం యేర్పర్చాలనే దెబ్బయ్యేళ్ళనాటి కోరికకు, ఆయన రూపకల్పన చేశాడు. రంగనాథస్వామి ఆలయానికి అనుబంధంగా, పెన్నతీరాన తిక్కన స్మారక మందిరాన్ని ఆయన నిర్మించాడు. రంగనాథాలయ ధర్మకర్తల సంఘాధ్యక్షుడుగా ఆయన చేసిన ఈ సత్కార్యం నెల్లూరు జిల్లా చరిత్రలో ఆయన్ను చిరంజీవిని చేస్తుంది. ఆ మందిర ప్రారంభోత్సవం త్వరలో జరిపించబోతున్నామని పదిహేను రోజుల క్రితం ఒకసభలో ప్రకటించబోయాడు. తిక్కన ఛాయాచిత్రాన్ని తెప్పించి ఆ సభలో పెట్టి, దాన్ని ఆ మందిరంలో ఆవిష్కరించబోతున్నామని ప్రకటించాడు. అదికళ్ళారా చూడకుండానే వెళ్ళిపోయాడు పాపం!

నెల్లూరుపట్టణం తన శ్రేయాన్ని కోరే ఒక సుపుత్రుణ్ణి కోల్పోయింది. వారి కుటుంబానికి మా సానుభూతి కె. వి. ఆర్. ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!

—



చిల్లకూరు సమీపంలో కనుగొనబడిన స్త్రీ శవం – కాదు, అస్థిపంజరం.

చిల్లకూరు సమీపంలో స్త్రీ అస్థిపంజరం!

గూడూరుకు నాలుగుమైళ్ళ దూరంలో చిల్లకూరుకు దక్షిణాన ఓడూరురాళ్ళక్వారీకి వెళ్ళే దారి సమీపంలోని పాడుబడిన గుంటలో 21 తేది ఒక మానవ అస్థిపంజరం కనుగొనబడింది.

శవం పూర్తిగా చెడిపోయింది; వొంటి మీద కండ అనేదిలేదు, చెవులు ముక్కు కళ్ళు ఏమీలేవు. ఆఖరుకు తలమీద వెంట్రుకలు కూడా లేవు; వుత్త ఎముకల గూడు మిగిలివుంది.

మెడలో బంగారురంగు పూసలు, నల్ల పూసలు కలసిన దండ వుండడాన్నిబట్టి, పక్కనే పగిలిన గ్లాసుగాజు, నల్లని ప్లాస్టిక్ కాటుక భరిణ వుండడాన్నిబట్టి ఆ శవం స్త్రీదై వుంటుందని భావింపబడు తున్నది. అంతేకాదు, ఈ పూసలదండ వగైరాలవల్ల ఆమె పేదరాలై వుండవచ్చు నని కూడా వూహించ తగివుంది. గూడూరు డాక్టరు శ్రీమతి రాజశ్రీ శవ పరీక్ష జరి పింది. పళ్ళ వరుసనుబట్టి ఆమె 40 ఏళ్ళ లోపు స్త్రీయై వుండవచ్చునని భావింప బడుతున్నది. ఎత్తు 5 అడుగులు.

ఈశవం ఎవరిదై వుంటుంది? దేనివల్ల చావు సంభవించి వుంటుంది? ఇక్కడకు ఎట్లా వచ్చింది? –ఈ ప్రశ్నలకు సమా ధానాలు వూహించుకోవలసిందేకాని, ఆధా రాలు లేవు. తమ ఫలానా మనిషి కనపడ లేదని ఎవరూ అనలేదు; శవం దొరికిన తర్వాతకూడా ఎవ్వరూ రాలేదు. దీనినిబట్టి ఈ స్త్రీ దూరప్రాంతానికి చెందివుంటుందా అనే అనుమానం కలుగుతుంది. సహజ మైన చావా, ఆత్మహత్యా, హత్యా అని తేల్చడానికికూడా వీలు లేదు. ఎముకలు తప్ప యింకేమీలేదు కాబట్టి అది అసాధ్యం. ఆత్మహత్య అయితే అక్కడకొచ్చి ఎందుకు చేసుకోవాలి; గాజులు గీజులు పగలవలసిన అవసరం ఏముంది అనేప్రశ్నలు వుత్పన్న మవుతాయి. కుక్కలనక్కలు లాక్కొచ్చి అక్కడ పడవేసినవనుకోడానికి, దరి దాపుల్లో స్మశానంకూడాలేదు. ఆమెను ఎక్క డైనా చెరచి, చంపి శవాన్ని ఇక్కడకు తెచ్చి పారేసివుంటారా? –దర్యాప్తులోదప్ప యిదీ తేలే అవకాశంలేదు. మొత్తానికి చిత్రంగావుంది. గూడూరు రూరల్ ఎస్. ఐ. శ్రీ జేసుదాసు దర్యాప్తు జరుపుతున్నారు.

మనిషిప్రాణం, అందునా స్త్రీ ప్రాణం ఎంత సలీసు, చుల్కన అయిపోయి దో చూడండి!

— —

నెల్లూరు మునిసిపాలిటీ

ప్ర క ట న

Rc. A 1/9205/75.

1975 సంవత్సరం ఫిబ్రవరినెల నెల్లూరుజిల్లా అసాధారణ నోటిఫి కేషనులో 1975–76 సం॥పు తే 28—1—75 దీ గల 650 నెంబరు తీర్మా నములో ఆమోదించి ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 351 క్రింద ప్రక టించిన నోటిఫికేషనులోని సాధారణ నిబంధనలకున్ను మరియు 23–7–75 తేదిగల 230 నెంబరు కౌన్సిలు తీర్మానములో ఆమోదించిన ప్రత్యేక నిబంధన లకున్ను లోబడి ఈ దిగువ షెడ్యూలులో వివరించిన 3 షాపురూములను 16—8—75 నుండి 31—3—80 వరకు అనుభవించు హక్కును మునిసిపల్ ఆఫీసులో 6—8—75 తేది బుధవారము ఉ 10 గంటలకు మునిసిపల్ కమీషనరువారిచేగాని లేదా వారిచేత అధికారము పొందిన మరి వి అధికారిచేగాని బహిరంగముగా ఏలము వేయబడును.

ఏలములో పాల్గొనదలచినవారు ప్రతి షాపురూముకు రూ 500 లు ధరావత్తు చెల్లించి రూ 15000 లు సాల్వెన్సి సర్టిఫికేటున్ను అతపరచి, ఏలము నాటివరకుగల 12 సం॥ల సాల్వెన్సి సర్టిఫికేటులో ఉదహరించిన ఆస్తులపై అన్యాక్రాంతములేనట్లు (ఎన్‌క బరెన్సు) సబ్‌రిజిస్ట్రారువారియొద్దనుండి సర్టిఫి కేటుపొంది పాటకుముందు దాఖలు చేయవలెను లేదా సదరు మొత్తమును నగదుగా ధరావత్తు చేయవచ్చును. పాట నెగ్గరి అడ్డె ప్రాతిపదికపైనుండును.

—షెడ్యూలు:—

క్రొత్తగా నిర్మించిన ట్రంకరోడ్డులోని ఏ. సి. సుబ్బారెడ్డి మునిసిపల్ భవనమునకుదక్షిణపువైపు గల 3 షాపురూములు విడివిడిగా.

పి. నాగేశ్వరరావు

కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు

ముఖ్యమంత్రి

(మొదటిపేజీ కొరవ)

రాల పరిమితి దాటిన భూవివాదులుగా వుద్యమాన్ని ఇంకా మొదలు పెట్టారు. అసలు సెంటుభూమి తమ పేరుతో లేకుండా చేసు కున్నవారున్నారు మీ మీ కమతాల వివ రాలు పంపండి అంటే, అటువంటివారు ఏమి పంపుతారు– ‘నదారతు’ అని పంప వలసిందేగదా! వారి స్టేట్‌మెంట్లు నమ్మి కాంగ్రెస్ నాయకత్వం సంతృప్తి చెందవల సిందేగదా! అటువంటి దొంగ స్వాములను కాంగ్రెస్ నాయకత్వం బయటకైనా లాగ గలుగుతుందా? ఇటువంటివారు కాంగ్రె సులో మాత్రమే వున్నారనుకోవడం పొరపాటు. కాంగెసును, ఇందిరాగాంధీని ప్రాద్దనం ఆడిపోసుకునే ప్రతిపక్షీయుల్లో కూడా అత్యధికంగానే వున్నారు.

భూమి పొక్కటే ముఖ్యమైన విషయం కాదు. వందల ఎకరాల భూమి వున్నా కటుంబ జరిగే ఆదాయం రాకపోవచ్చు. సీలింగుకు మించిన కమతంవున్నా, అప్పూ అదంతా దాలనివారు వుండవచ్చు కాల కీయాలు, ఎన్నికలు దాటమంచిని దివాలా తీయిందాలు గదా! సెంటు భూమిలేకున్నా; సీలింగుకు మించినదేకాదు, వున్నభూమి అంతా ప్రభుత్వానికి వుదారంగా యిచ్చి వేసినా, పదితరాలవారు సుఖంగా, విలా సంగా బ్రతికే యితర గుప్తవనరులు కలి గినవారుంటారు. వంద ఎకరాల భూమి ఎక్కువగా కలిగినవారికంటే, ఇటువంటి వారే ప్రమాదం. భూకమతాల వివరాలు తెలపమనడం కాదు; అజ్ఞాత సంపదను కూడా వెలికితీసే ప్రయత్నం జరగాలి. అదనపుభూమిని అర్పించే ఔదార్యం చాలదు; అన్ని విషయాల్లో ఆదర్శంగా వుండగలగాలి.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు భూపరి మితి చట్టాన్ని గట్టిగా అమలు జరిపే పట్టు దలతోనే వున్నారు. అంతేకాదు, తన అద నపు భూమిని పరిహారరహితంగా ముందు అర్పించి, అందరికీ మార్గదర్శకులవు తున్నారు. ఈ సందర్భంలో ఒక మాట చెప్పారు: దీర్ఘతేవస్థ విచారణ గదాఇలో అధికార్ల అవినీతి అధికంగానే వుటున్నట్లు, వాళ్ళ జేబులు నింపుకుంటున్నట్లు వదం తులు వినవస్తున్నాయి ఇది వాస్తవమైతే కాపలనుకొట్టి గ్రద్దలకు పెట్టడమే అవు తుంది; రైతును దెబ్బతీసి, ప్రభుత్వోగికి లాభం చేకూర్చడమవుతుంది. ఈ విష యంలో ప్రభుత్వం తీవ్రమైన హెచ్చరిక చేసి, భూపరిమితి కార్యకలాపాలు అవినీతికి అతీతంగా జరిగేట్లు చూడాలి.

కాంగ్రెస్ ముఖ్యులందరూ, ముఖ్యంగా అధికార పదవులలో వున్న వారు ముఖ్య మంత్రి ఆదర్శాన్ని అనుసరించి;కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వాలకు నైతిక ప్రతిష్ఠను, బలాన్ని చేకూర్చడం ధర్మం.

— —

(6వ పేజీ కొరవ)

ఎంతో మేలుచేశారని; ప్రభుత్వం బలహీన వర్గాలకు చేస్తున్నసహాయాన్ని సద్వినియో గంచేసుకొని వృద్ధికి రావాల్సేగాని దుడుకు తనం ఉడుకుతనం పనికిరావని సభ్యు లన్నారు.

—ఇంకా వున్నాయి.

మరణాలు

కోటపల్లిగూడూరు వాసి శ్రీ పాణెం ముద్దుకృష్ణారెడ్డి (67) 18 తేదీ రాత్రి 7-30 కు గుండెపోటుతో క్షణంలో ప్రాణాలు విడిచారు.

ముద్దుకృష్ణారెడ్డి వ్యవసాయపండితుడు; ఆధునిక పద్ధతులు, కొత్తకొత్త రకాలను లను అనక్తితో చేపట్టి అద్భుతంగా కృషి చేసి అభ్యుదయ రైతు పాణెం పిచ్చిరెడ్డి గారికి తమ్ముడు; రిటైర్ ఇంజనీరు గోపాల కృష్ణారెడ్డిగారికి పినతండ్రి.

ఆయన పెద్దకుమారుడైన శ్రీ బల రామరెడ్డికి, వారి ఆప్తబంధువులకు మా సానుభూతి

. . .

పి. వ. ఇంజనీరింగ్ కాలేజీ సహాస్తా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేకరి శ్రీ ఏ. గోపాలకృష్ణయ్య తమ్ముడు మదనగోపాల్ (42) గుండెపోటుతో 22 తేది అకాల మృత్యువువాతబడినాడు. చిన్నవయస్సు, భార్య ఇద్దరు పిల్లలు వున్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ భాస్కర రావు తక్షణ సహాయంగా రూ 300 లు యిచ్చేదమేకాక, నిరాధారమైన అతని కుటుంబానికి నిధిని సమకూర్చిపెట్టే ప్రయత్నంకూడా చేస్తున్నారట హృదయం కలవారు చేసేపని యిది.

కొనగూడదు

నా భార్య పేటు వనం నాగమ్మకు నెల్లూరు టౌన్, కాకర్లవారి వీధిలో డోరు 209 నెంబరు గల మిద్దెయిల్లు వున్నది. సదరు యింటికి పట్టేదారు నేను హక్కు దారుడను. ఎవరైనా కొనదలచుకొన్న వారు నాతో నేరుగా సంప్రతించవలెను. నాకు ఎరుకలేకుండ ఎవరేని కొనుగోలు చేసిన, అందుకు జరుగు కష్ట, నష్టము లకు వారే బాధ్యులు.

ఎం. ఏ. రామస్వామి,

C/O ఎం నానాదాన్ ఎం. ఎల్. ఏ.,

186 రైల్వే ఫీడర్సు రోడ్,

నెల్లూరు.

కొత్తపేట డి॥ ము॥ కోర్టులో

వారంటు యిలాకా

రాజోలు డియం సి. ఓ. ఎస్ 108/65

ఇ పి 21–74

షయ్యూరి సూర్యనారాయణరాజు —వాది

నందెపు సుబ్బారావు —ప్రతివాది

యీ నెంబరు డిక్రీప్రకారం ప్రతివాది వల్లను వాదికి రావలసిన బాకీగాను ప్రతి వాది తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి వసూలుకోర్టువారిమధ్యకును 13-8-75 సదరు తేదీన బహిరంగవేలం వేయబడును గనుక వలయువారు వచ్చి వేలం పాడుకోవచ్చును. వేలంకాబోవు ఆస్తుల వివరం: తూర్పుగోదావరిజిల్లా కొత్త పేట తాలూకా అంబాజిపేట సబ్‌రిజిస్ట్రారు లోచేరిన పోతవరం గ్రామంతాలూకు గ్రామకంఠం యీ 0–15 (0–60) హైక్టర్లులో యింటి నెం. 1–72కు గల పెంకుటి యిల్లుకు హద్దులు: [తూ]పులి మోతర వెంకటరత్నం వుప్పల రామారావు గార్ల స్థలం [ది] కొత్తూరి దీక్షితులుగారి స్థలం పడమర రోడ్డు [ఉ] నందెపు భాస్కరరామమూర్తి స్థలం యీ మధ్య 0-15 ట్లు భూమిన్ని యిందులో వున్న పెంకుటి యిల్లు నానాఫలవృక్షములున్నూ

—యం. రామశాస్త్రి

అడ్వొకేటు

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

ఐ. పి 560/74 ఓ యస్ 154/74

పరిటాల పిచ్చయ్య —పిటీషనరు (వాది).

1. సోమవరపు శేషమ్మ W/O శేషిరెడ్డి 2 సోమవరపు యానాదిరెడ్డి S/O శేషి రెడ్డి 3. సోమవరపు సుబ్బారెడ్డి S/O శేషి రెడ్డి 4 సోమవరపు సుబ్బరామిరెడ్డి అల యాస్ సుబ్బరామయ్య S/O శేషిరెడ్డి సా॥ నాగు పాడు, ఆత్మకూరు తాలూకా, నెల్లూరుజిల్లా–రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

2 నుండి నాలుగు రెస్పాండెంట్లకు అక్నో వణ నోటీసు పైనెంబరు దావాలో ప్రతి వాది అయిన సోమవరపు శేషిరెడ్డి చని పోయిన దున మిమ్ములను వారసులుగా దావాలో ప్రతివాదులుగా చేర్చవలసిందిగా కోరుచూ యీ పిటీషను దాఖలు చేసి యున్నందున సదరువిషయమై మీకు నోటీసు నిమిత్తం 1-8-75 తేదికి వాయిదా అయివున్నది. గనుక ఆదినం పగలు 11 గంటలకు హైకోర్టుకు హాజరుగాకున్న యెడల సదరు విషయము మీ పరోక్షమందు తీర్మానించబడును.

—కోట శ్రీరాములు, అడ్వొకేటు.

ఒంగోలు సబ్‌జడ్జి కోర్టులో

ఓ యస్ నెం 289/70

ఇ. పి. నెం. 181/74

దాసా వెంకటేశ్వర్లు —డి. హెచ్ ఆర్.

దేవరపల్లి వెంకటసుబ్బారెడ్డి –జె డి ఆర్.

వేలం ప్రకటన

ఈక్రింది షెడ్యూలు దాఖలా జె.డి.ఆర్. తాలూకు ఆస్తిని తే 9—9—75 దిన ఒంగోలు సబ్‌జడ్జివారికోర్టులో బహిరంగ ముగా వేలము వేయబడును గాన తెలుపడ మైనది.

—షెడ్యూలు—

1) నర్సారావుపేట డి ఠి. అమ్మన బ్రోలు సబ్ డి. యిలాకా హనుమాపురం గ్రామ యినాం పట్టా నె 439, 440 దు సర్వే నె 163 దు యు 13-96 ట్లులో యు 9-31 ట్లు మెట్ట కాటావారికేను అను పేరుగల భూమికి హద్దులు [తూ] సర్కారు డొంక [ద] కంజాల శేషిరెడ్డి [ప] జె. డి. ఆర్. తాలూకు భూమికొంతవరకు, దేవర పల్లి రామిరెడ్డి, పిచ్చిరెడ్డి వగైరాల భూములు [ఉ] జె. డి. ఆర్. తాలూకు సర్వే నె 161 భూమి యీ హద్దులలోని యు 9-31 ట్లలో సముష్టిన జె డి. ఆర్. కు హక్కుగలభూమి యు 4-65 1/2 ట్లు లేక 1 హె. 87 ఎ. చ. మీ 42 చ. మీటర్లు డి. హో. ధర రూ. 5000 లు, అమీనావారి కిమ్మత్తు రూ. 15000 లు కోర్టువారి ధర రూ. 15000 లు

2) డిటో గ్రామ నెం. 3 దు పట్టా నెం. 160 దు సర్వే యు5-54 ట్లలో యు 1-39 ట్లుకు హద్దులు: [తూ] దేవర పల్లి వెంకటసుబ్బారెడ్డి, కోటిరెడ్డి గార్ల భూములు [ద] దేవరపల్లి రామిరెడ్డి వగై రాల జాయింటు భూమి [ప] వరకమ్మగారి యినాం [ఉ] కంజాల శ్రీరాములు భూమి. ఈహద్దులలోని యు 1-39 ట్లలో సముష్టిన జె డి. కు హక్కుగల సగం యు 0-69½ట్లు సరియగు 28 చ. దె. మీటర్లు 3 చ. మీటర్లు డి హో. కిమ్మత్తు రూ1000-00లు, అమీనా కిమ్మత్తు రూ 2000-00 కోర్టువారి కిమ్మత్తు రూ 2000-00లు.

3) డిటో గ్రామ నెం. 161 దు పట్టా నెం. 173/2కు సర్వే యు4-70 ట్లలో యు2-00ట్ల భూమికి హద్దులు: [తూ] దాసా నాగిరెడ్డి, వాకా వెంకటకృష్ణారెడ్డి, మారెళ్ళ చిన కోటయ్య వగైరాల భూములు [ద] దాకా బాపిరెడ్డి భూమి [ప] జంపు పెద్దన్న కొంతవరకు, వాకా అంకిరెడ్డి భూమి [ఉ] వాకా శ్రీరాములు భూమి. యీ హద్దుల లోని యు 2-00లలో సముష్టిన జె డి. కు హక్కుగల సగం యు 1-00 ట్లుకు సరియగు 40 చ. దె. మీ 33 చ. మీటర్లు డి హో. కిమ్మత్తు రూ 500-00, అమీనా కిమ్మత్తు రూ 1000-00, కోర్టువారి కిమ్మత్తు రూ 1000-00లు.

షరా: 1వ అయిటంకు సంబంధించి తే 13-11-69 దిన యిండియన్ బ్యాంకి వారికి తాకట్టుపెట్టిన రూ 15000-00 లకు, సెంట్రల్ బ్యాంకి వారికి తే 12-10-71 దిన తాకట్టు పెట్టిన రూ 15000-00 లకు 28-12-72 తేదిన సెంట్రల్ బ్యాంకి వారికి తాకట్టుపెట్టిన రూ 15000-00 లకు లోబడి వేలం జరుపబడును. గాన సదరు మొత్తము లకు లోబడి పాట పెట్టుకొనవలయును

—నైనంపాటి వెంకటేశ్వరరావు

డి హో. అడ్వొకేటు.

ఆస్తుల అమ్మకము

ఈ క్రింది ఆస్తులు అమ్మబడును

1) నెల్లూరు దర్గామిట్ట పాదలకూరు రోడ్డుకు పడమర, నెల్లూరు చెరువు కుడ్డిణం కోళ్ళఫారం వెంబడి 65½ సెంట్లు మెట్టభూమి

2) రాపూరు తాలూకా గిద్దలూరు గ్రామములో 3 అంకణముల సిమెంటు రేకులఇల్లు, పూరిల్లు, బావి, అందువెంబడి వామూ బొద్దు

3) కలిదిండు గ్రామములో హైస్కూలు ఆవుస్థలము ఆనుకొని 50 అంకణముల ఖాళీస్థలము

వివరములకు:

సి. వి. రామచంద్రరావు

లెక్చరర్,

టెక్కామిట్ట - నెల్లూరు.

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఇ పి. 147/73 ఓ. యస్ 153/71

అవిశాల చిన్నమ్మ —వాది

(1) కొణిదెన సుబ్బారామయ్య (2) కొణిదెన శేషగిరిరావు సాకిన బోగోలుగ్రామం కావలి తాలూకా —ప్రతివాదులు.

ఈ క్రిందనుదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తి యీ కోర్టుయొద్ద 11-8-75 తేది ఉదయం 11 గంటలు మొదలుకొని యీలంపాటు జరుగును.

మెహద్దులు: కావలి తాలూకా బోగోలు గ్రామంలో పూరియిల్లు ఖాళీస్థలముకు వాద్దులు: [తూ] గుండాలమ్మ [ద] కాయింటుదారి [ప] నూవుశెట్టి వెంకయ్య [ఉ] యాకోబు Baig స్థలం కొంతవరకు మావవరపు రెంగయ్య స్థలం కొంతవరకు యీలోని 4 అంకణముల పూరియిల్లు 11 అంకణముల ఖాళీస్థలం. వాదిధర రు. 100 అమీనాధర రూ. 3500 లు.

—రంగంవల్లి రామమూర్తి అడ్వకేటు

మార్కాపురం డివి ముసి కోర్టులో

ఇ. పి. 100/74. ఓ. యస్. 158/1966

మూలదెబ్బమ్మ బోతివార్సులు, గోదావు లక్ష్మమ్మ వగైరా —పిటిషనర్లు (వాద్లు)

మూల చిన్నగనెమ్మ వగైరా —ప్రతివాదు.

2)మూలమూగెయ్య తండ్రి యర్రయ్య, హోం మద్దంకట్ట మార్కాపురం తాలూకు అనువారికి, ఈ నెలలో చనిపోయిన వాది డి. హెచ్ కు వార్సులగ చేస్తూ కన్ను డిక్రీ అమలు జప్తుకున్ను అర్జీ దాఖలు చేసినందున, సి అప్లేషణవినుటకు 7—8—1975 తేదికి వాయిదా వేయడ మైనది. ఆదినం ఉ 10 గం. కోర్టుఎదుట హాజరై సి అప్లేషణ చెప్పనియెడల సి పరోక్షమందు ఏకారించి తీర్మానించబడును.

—టి. నాగభూషణరావు, అడ్వకేటు



శివారెడ్డి పద్యాలు

కె. వి. ఆర్. అస్తమయం

మనిషిమారలేదు, మందానబోదు
సరనుప్రేమ, కాలనర్పమొద్ది
పొట్టబెట్టుకుంది పొయ్యారు చెయిదారి
కలవకూరు యింక కానరాడు!

చెన్నకంచెచ్చెదువు వెంకన్నహృదయమ్ము
మాటకాస్త పెళుసు మాకుచెలుసు,
మధ్యకాలమంచె మటుమాయమయ్యారు
కే. వి. యారు, వారి తీవిపేరు!

బంధుతాలవేణ్ణా, మంచిమార్పులమేణ్ణా
గాఢ్ఢుగోదవేణ్ణా, కిడ్డవేణ్ణా -
ఏడిసిదిగాదు, యెవరు నీ వెనువెంబ
రారు, మంచిసెడ్డ దారిలోడు!

లేగుంటపాడు విద్యుత్తు

ముందేచీకటి కొంపిది
యెందుకు చెవకాపలేంది యీగ్రామములో
వుందికరెంటు అనాదిగ,
అంధకారబంధురమ్ము, అడిగేదెరూ?

అసమానమైన ఆహారిగా పీవు
వట్టపగలువచ్చి వంకరిండి
కళ్ళసిళ్ళనుడిది వెళ్ళేవు విద్యుత్తు
ఏమనందుతల్లి, నీమహత్తు!

వగ్గంధాది నీవు పబ్బాల్లో విహరిస్తె
సేదదిర్చుకోని సినిమాల్లో
పవ్వళిస్తె వచ్చె పజయేమిగావాలె
ఆలోదించు, వద్దు ఆగ్రహమ్ము!

తిరుపతి లడ్డు

ఎక్కలేక కొండ నెక్కాను వెంకన్న
లడ్డుకొరకు, నేసుపడ్డబాధ
తివ్వలెన్ని, మీకు చెప్ప సాధ్యంగాదు
బత్తెనుండి ఎట్నాయిరబడ్డ!

ముందుబాలేదు మోతాము తగ్గింది
యేడగానుపీల జీడివచ్చ
పొదుపు, కాదులేర పొయ్యికాజేసింది
అతుబడ్డ పాపమర్సా లక!

హెచ్. కే. బాబు

హడలనిన్నుబాస్తె అధికారవర్గమ్మ,
కలగనిన్నుబాస్తె కావుదవము
సిద్ధాంతమల వు నెల్లూరజిల్లాలొ
హెచ్. కె. బాబు! పొయ్యివెంకెళ్ళాండి

అదరించెవాడు ఆఫీసుకేనెళ్తె,
నన్నుబాస్తె బిట్టునవ్వెవాడు
కాళగుంది హెచ్. కె బాబు పిడ్కోలంచె
కుంపటయ్యి మనసు కుములుతుంది!

బియ్యాడి రిజల్టున్న

పిత్రు పొయిచూచి బియ్యాడివలితాలు
హడలిపొబున చూచి ఆ రిజల్టున్న,
పానుగానివాడు పస్తానురానోడు
లేనోడు పొయ్యి లిష్టబూమ.

ఇయ్యా వెంకటస్వామి!
తియ్యగహృదయమ్మ సిరితెలుగునాకు యీ
బియ్యాడి కాళికి
నియ్యది ప్రత్యేకతోట సివు నమూనా

పి. వి సుబ్బారెడ్డి

అయ్యా సుబ్బారెడ్డి!
యిమ్మొడల ప్రమోషనొచ్చి యీవార్డీవో
వైయ్యావు, గుక్కదడవవి?
తియ్యనిపాసియమొండు తెప్పించియవా?

— —

ఊన్నమాట

(నవపేకికారవ)

దైన ఒకమంత్రికి సాధ్యమయ్యేపనికాదు. ముఖ్యమంత్రి వెంగళరావుగారి నిండు సహకారం వుడవచ్చు; ఇంకా అనేకమంది ముఖ్యులు సహకరించి వుండవచ్చు; కాని కృష్ణరావుగారి పట్టుదల, అవిరామమైన కృషిశేకుండే మహోసధలు బరిగివుండేది కాదు. ఇంకొకరు చేయలేరనికాదు, చేయగలిగినవారు లేరనికాదు: కాని ఇంత మరుకు ఆ విశ్వప్రయత్నానికి ఎవ్వరూ పూనుకోలేదు. అసామాన్యమైన దీక్ష, అసాధారణమైన పట్టుదలలు వుండబట్టి, బుద్ధిబిరిన శెలుగు మమకారం వుడబట్టి, అవధులులేని ఆత్మవిశ్వాసం వుండబట్టి కృష్ణరావుగారు అనితరసాధ్యమైన ఆ మహత్కార్యానికి పూనుకోగలిగారు, విజయవంతంగా నెరవేర్చగలిగారు.

ఉత్తరువులు, ఆజ్ఞలు జారీచేసి సుఖంగా కూర్చోవడంకాదు; మహోసధల నిర్వహణ, ఏర్పాట్లు ప్రతిదిన్న పనిలోనూ ఒక కార్యకర్తగా ఆయన స్వయంగా పాల్గొన్నాడు, శారీరక శ్రమకు సైతం లోనైనాడు. సినిమావారిని వెంబేసుకొని జిల్లాజిల్లా తిరగడమనేది ఎంత శ్రమతోకూడినవనో వూహించుకుంటే, కృష్ణారావుగారి అలసినిసోం, తన్మయత ఎంతగాఢమైనవో అర్థమవుతుంది. తెలుగువారిచరిత్రలో ఎందరో గనిపని కృష్ణరావుగారు చేయగలిగారు; చరిత్ర సృష్టించగలిగారు. కృష్ణరావుగారి మంత్రిత్వానికే కాదు, ఆయన జీవితానికి పరిమళాన్ని, పరిపూర్ణ సార్థకతనుకూర్చే అపూర్వకార్యం ఇది.

నిరాడంబరతతో మంత్రిత్వానికిమాన్యతతూర్చినవాడు కృష్ణరావు; చేసిది చేశారు కోవడంకాకుండా, వున్నది పేదసాదకు పంచిపెట్టిన మార్గదర్శకుడు కృష్ణరావు; అడిగినా ఆస్తిపాస్తుల వివరాలు యివ్వని వ్యక్తిత్వుల్లో, అరగకుండా తన స్థితిని ముఖ్యమంత్రి ముందు వుంచిన అదర్శకుడు కృష్ణరావు: మంత్రిత్వపు ఆడంబరాలనే కాక, వేతనాన్ని కూడా స్వచ్ఛందంగా తగ్గించుకొని పొదుపుకు దారిచూపినవాడు కృష్ణరావు. కృష్ణరావుగారి విషయంలో యిది పొగడ్తలుకావు; హృదయగతంగా వెలువడే పరిమితమైన ప్రశంసలు.

ఆయన పూలమాలలు వేసుకోరు; జన్మదినోత్సవ సందర్భంలో ఈ దిన్న ఆదినందన మాలనైనా స్వీకరిస్తారా?

పంచాంగం

వృష్టి

జులై 26 తేది మొదలు ఆగష్టు 7 తేదిలోగా వర్షించుయోగం కలదు.

పుష్యమికార్తె

జులై 20 తేది సాయంత్రం గం. 6-25 మొదలు ఆగష్టు 3 తేది సాయంత్రం గం. 6-55 నిమిషములవరకు పుష్యమికార్తె. పూర్ణఅలర్, కప్ప

రవి శని సంయోగం

జులై 17 తేదిమొదలు ఆగష్టు 17 తేది వరకు రవి శని సంయోగం. కటకరాశి సంచారం.

కుజ చలనం

ఆగష్టు 5 తేది కుజచలనం.

జులై తిథులు

26	శని	తదియ మ.	2-44 గం.వ.
27	ఆది	చవితి సా.	4-41 గం.వ.
28	సోమ	పంచమి సా.	6-39 ,,
29	మంగళ	షష్ఠి రా.	8-27 ,,
30	బుధ	సప్తమి రా.	9-57 ,,
31	గురు	అష్టమి రా.	11-06 ,,

ఆగష్టుతిథి

1	శుక్ర	నవమి రా.	11-39 ,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరకాశి

అమ్మకానికి

కోళ్ళ ఎరువు

అన్ని రకాల పైర్లకు అనువైన మంచి కోళ్ళ ఎరువు మూడు 100 బస్తాలు అమ్మకానికి సిద్ధంగా వున్నాయి.

ధర సరసం

కావల్సినవారు వెంటనే క్రింది చిరునామాను సంప్రదించండి.

కృష్ణారెడ్డి ఫారమ్

ఫోన్: 1426

(రామ మందిరంరోడ్డు క్రాస్సున)

కాలాజీనగర్ - నెల్లూరు

జమీకార్తె చందా

సంవత్సరం చందా	రు 20-00
6 మాసములకు	రు 11-00
రిడ్రవతి	00-40

మొక్కగా వంగనిది మ్రానై వంగదు

నేటి బాలలే రేపటి పౌరులు

ఈ భవిష్యత్ పౌరులకు చిన్నప్పటినుంచే చదువు సంధ్యలు నేర్పాలి వారికి వారు ప్రయోజకులుగా, దేశానికి ప్రయోజనకారులుగా తీర్చిదిద్దాలి. మొక్కగా వున్నప్పుడే వంచితే మ్రానయినప్పుడు కోరినరీతిగా వుంటుంది.

అందుకే ప్రాథమిక విద్యకు ప్రాధాన్యం యివ్వడం జరిగింది.

ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో 1 నుంచి 5 వ తరగతివరకు మొత్తం 43 లక్షలమంది బాలలు నమోదయ్యారు 1974-75 లో అదనంగా మరొక లక్ష మంది నమోదుకాగలరు.

ఆరు, ఏడు తరగతుల్లో 6 లక్షల 70 వేలమంది బాలలు నమోదయ్యారు. 1974-75 లో అదనంగా 75 వేలమంది బాలలు నమోదు కాగలరు.

బాలబాలికల్ని ఆకర్షించడానికి మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలుపరచబడుతోంది. వర్తమాన సంవత్సరంలో ఇందుకు 56 వేల రూపాయలు కేటాయించడం జరిగింది.

సమాచార పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

DIP 215/C3/Advt-75

తారలధర తగ్గుదల!!

తారల ధరలు కొంచెం తగ్గుముఖం పట్టబోతున్నాయి. ఐతే ధరల తగ్గుదలకు, దేశంలో నిత్యావసర వస్తువులధరల మొత్తం మీదున్న ఎమర్జెన్సీకి కొత్తగా సంబంధం లేదని వివరణ. నిజానికి శుభవరిదామాన్ని, ఇటీవల ఊపిరిపోసుకున్న తెలుగునిర్మాతల సంఘం తొలివిజయంగా లెక్కగట్టవచ్చు.

తెలుగుచిత్ర నిర్మాణవ్యయం మరీ ఆకాశపుటంచులకు ఎగసిపోవడం పరిశ్రమకు అంత ఆరోగ్యకరం కాదని కంచెలను కున్న నిర్మాతలు, తమ సంస్థద్వారా, నటీనటులు ధరవరలు తగ్గించుకుని సహకారమును కాపాడాలని అన్నారు. అందులోని నిజాన్ని తెలుగు నటీనటులు గుర్తించి, తమ సంస్థద్వారా, 'రేట్లు తగ్గించేస్తున్నాం' అని మొన్న 14 తేది ప్రకటించారు. ఈ నిర్ణయం అమలుకు నేడు హార్తం ఆగస్టు 15 తేది.

చిత్రనిర్మాణవ్యయంలో పెద్ద వాటా నటీనటులదే! దాన్ని తగ్గించని పక్షంలో పరిశ్రమకు గడ్డురోజులు పోవన్న నిజం అందరూ ఎరిగిందే అయినా పిల్లిమెడలో గంటకట్టేదెవరు? ఆ సాహసాన్ని, చక్ర



గూడూరు - కాళిదాస నికేతన్ వారి రంగస్థల వేదికకు సినీగాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం రిబ్బన్ కత్తిరిస్తున్నాడు పక్కన ఇటు-డి వ చైర్మన్ గోపాలకృష్ణారెడ్డి, సమితి అధ్యక్షుడు సి. సి. ఆర్. గోపాలరెడ్డి

మాదేసూదనలు లేవు, గనుక మన చిత్ర పరిశ్రమమీద అట్టే ఆశలుంచుకోతగదని

సంగీత నాటక అకాడమీ సభ్యుడు శ్రీ బి. గురవారెడ్డి నూతనోత్సాహంతో ఈ

హైదరాబాదులో రామారావు స్టుడియో, శిక్షణాలయం

వర్తులు తమ చిత్రంలో నటింపడానికి అంగీకరించడమే మహా ప్రసాదంగా భావించే నిర్మాతలు, రేట్ల విషయంలో నోరెత్తగలరా? ఇన్నాళ్ళకు నిర్మాతలకొక సంఘం ఆటూ ఏర్పడింది గనుక, వ్యక్తిగతంగా చెప్పలేని మాట సంఘపరంగా చెప్పగల్గాము. అందుకు నటీనటుల సంఘం వెంటనే సత్సహకారాన్నిచ్చింది.

ఐతే ఇంకమాత్రాన్నే పరిశ్రమ బాగుపడిపోతాడనుకుంటే అదికేవలం భ్రమే! ఈ నటీనటుల సంఘం ఆరంభంలోంచగా, అస్తవ్యస్తంగా వున్న సంగతి అమభ్యస్పష్టమైంది. ప్రముఖ నటీనటులు చాలా మందికి ఈ సంఘంతో సంబంధాలేవు, సభ్యత్వాలలా లేవు. మరి పరిశ్రమలోని నటీనటులందరూ ఈసభ్యత్వాన్నిఖచ్చితంగా పాటిస్తారా-అంటే ఖచ్చితంగా అవునని చెప్పలేము. అగ్రశ్రేణితారలకు అన్వయించకుండా, చిన్నచిన్న నటీనటులకే ఈ ప్రకటన పరిమితమైతే, అది కాకులను కొట్టి గబ్బిలకు వేసినట్లవుతుంది.

ఏమైనా, నిర్మాణవ్యయభారం హెచ్చు కావడానికి నటీనటులు కారణం - అన్న నిజాన్ని నటీనటుల సంఘం అమోదించడం

పిస్తూంది!

పాతకథ - కొత్తనాటకం

తనగీకరచనకు తానే సంగీతం సమకూర్చుకుని నెల్లూరు, మద్రాసు వగైరాదోట్ల



నెల్లూరు-లలితకళాభారతి ప్రారంభోత్సవంలో దర్శకుడు పి. సి రెడ్డి, సంస్థ ఉపాధ్యక్ష అధ్యక్షులు పొన్నాల రామసుబ్బారెడ్డి, బి గురవారెడ్డి

కచేరీలు చేసిన నెల్లూరు యువకుడు నాదూరి కృష్ణగోపాల్ పాత శ్రీకృష్ణదేవరాయలు కథను నాటకంగా రాసి ఇటీవల

సంస్థను స్థాపించాడు. డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి సభను అధ్యక్షించి, సంస్థను ఆశీర్వదించారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి సభను ప్రారంభించి, నెల్లూరు నాటకరంగ

చిత్రను స్థాలివులాకంగా సమీక్షించారు. నెల్లూరీయుడైన సినిమా దర్శకుడు శ్రీ పి చంద్రశేఖర్ రెడ్డి సంస్థచిహ్నాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి సందేశాలు వదివారు.

ప్రారంభంలోనే ఒక మంచిపనిచేసింది సంస్థ. నాటకరంగంలో నెల్లూరు ఖ్యాతిని ఇనుమడింపజేసిన పెనుకటితరం నటులను, యువతరాన్ని శాలువాతో సత్కరించింది. ముట్నూరి కృష్ణారావు, కవిపండితుడు మోవర్ల రామకృష్ణయ్య, కామరాజు శ్రీరామమూర్తి, నాట్యాచార్యుడు కోటి సుబ్రహ్మణ్యం, సంగీతకారుడు రామనాథశర్మ, ఎం. విశ్వనాథరెడ్డి, సోమిశెట్టి నరసింహగుప్త వంటి వృద్ధ కళాకారులతో పాటు యువతరానికి చెందిన నటుడు పొన్నాల రామసుబ్బారెడ్డి, రచయిత ముత్తరాజు సుబ్బారావు, శ్రీ పాత్రధారణలో స్థానం వారసుడు రేవతి రమణ, చిత్రకారుడు మునిసుమార్గం కూడా గోపాలరెడ్డిగారు సన్మానించారు.

గురవారెడ్డి అధ్యక్షతన ఈ సంస్థ నాలుగుకాలాలపాటు వర్ధిల్లగలదని

పియర్ నాటకం 'మెక్ బెత్'కు అనుసరణ యిది చిత్రం కాగుంది.

* * *

27 తేది ఉదయం విజయ మహాల్లో 'గాయిత్రి' అనే మంచియాళ చిత్రం ప్రదర్శింపబోతున్న దీ సంస్థ మొత్తానికి 'ప్రాఫిల్మ్' సభ్యులు మంది సినిమాలు కడువుదీరా చూశగల్గుతున్నారు!

హైదరాబాదులో రామారావు స్టూడియో

సంకల్పబద్ధి వుండాలే-దీ కార్యసిద్ధి కాసుండాపోదు. హైదరాబాదులో స్టుడియో నిర్మించాలనే ఆలోచన ఎలా వచ్చిందో రామారావుకు కల్గినతర్వాత అది కార్యరూపానికి రాకపోవడమంటూ జరగదు.

ముషీరాబాదులోని తన రెండెకరాల స్థలంలో స్టుడియో నిర్మించడానికి రామారావు పూనుకున్నాడు ఈ స్థలంలో హాస్పిటల్ కట్టించాలని అనుకుంటుండే వారు; ఆ ప్రయత్నం విరమించుకుని ఇప్పుడు 'రామకృష్ణ సినీస్టుడియో' నిర్మించబోతున్నారు.

ఈ స్టుడియో నిర్మాణానికి 57 లక్షలు ఖర్చవుతుందట. ఈ సంవత్సరాంతానికి నిర్మాణం పూర్తిచెయ్యాలని సంకల్పించారు. అందులో రికార్డింగ్, రీరికార్డింగ్, కార్పెంటరీ, లైటింగ్ వగైరా ఆధునిక సౌకర్యాలన్నీ వుంటాయట. నటీనటులకు ఏర్పరుచుకోవడానికి గదులుకూడా నిర్మిస్తారట.

వచ్చేడాదికి రెండు ఫ్లోర్లతో స్టుడియో ప్రారంభమవుతుంది. చిత్రనిర్మాణానికి అవసరమైన అన్ని వసతులూ అందులో ఏర్పాటు చేయాలని ప్రయత్నం. రామారావు చిత్రాలు- దానవీర శూరకర్ణ, దానశూరకర్ణ ఈ స్టుడియోలోనే నిర్మించబోతారట.

రామారావు స్టుడియో నిర్మాణం పూర్తి కాగానే హైదరాబాదులో ఒక నటీనట శిక్షణాలయంకూడా ప్రారంభిచబోతారట. తన స్టుడియోలో నిర్మించే చిత్రాలకు అవసరమైన నటీనటులను ఈ శిక్షణాలయం అందివ్వగలదని, అందరం హైదరాబాదు

—కారవ 10 వ పేజీలో

నెల్లూరు కళాభారతి : గూడూరు సంగీత సన్మానం

అంగి ఈ ప్రకటనతో. ఇప్పటికితవచ్చే దీని విలువ.

నటీనటుల సంఘం మరికొన్ని నిర్ణయాలుకూడా చేసింది-కాల్షీట్సుకు వేళకు రావాలి; ఆదివారాలు పనిచెయ్యకూడదు; మేకప్, శిరోజాలంకరణ వగైరా విషయాల్లో నిర్మాణసంస్థ నియామకాలను పాటించాలి-ఇట్లాంటివి.

* * *

నిజానికి చిత్రరంగంలో నిర్మాత, దర్శకుల కంటే నటీనటుల ప్రాధాన్యం ఎప్పుడైతే పెరిగిందో, అప్పుడే పరిశ్రమకు అన్ని విధాలా అరిష్టం దాపురించింది. కథలో, సన్నివేశాల్లో మార్పుల దగ్గర్నుంచి దర్శకుని నియామకందాకా - ఆన్ని అగ్రశ్రేణి తారల అభిప్రాయసారం జరగడం పరిశ్రమకు పట్టిన పెద్దదౌర్భాగ్యం నామకార్థపు కథకులు, దర్శకులతో చిత్రాలు నిర్మించే మహానుభావులవల్లనే చిత్రరంగం ఈ దశకు వచ్చింది. ఈ దోరణి ఇప్పట్లో

ఆగిపోయేలా కనిపించడంలేదు. ఇప్పటికితవచ్చే దీని విలువ.

నటీనటుల సంఘం మరికొన్ని నిర్ణయాలుకూడా చేసింది-కాల్షీట్సుకు వేళకు రావాలి; ఆదివారాలు పనిచెయ్యకూడదు; మేకప్, శిరోజాలంకరణ వగైరా విషయాల్లో నిర్మాణసంస్థ నియామకాలను పాటించాలి-ఇట్లాంటివి.

* * *

నిజానికి చిత్రరంగంలో నిర్మాత, దర్శకుల కంటే నటీనటుల ప్రాధాన్యం ఎప్పుడైతే పెరిగిందో, అప్పుడే పరిశ్రమకు అన్ని విధాలా అరిష్టం దాపురించింది. కథలో, సన్నివేశాల్లో మార్పుల దగ్గర్నుంచి దర్శకుని నియామకందాకా - ఆన్ని అగ్రశ్రేణిత



అమృత హృదయుడు
కె. వి. ఆర్.

నెల్లూరుజిల్లాలో నూరేళ్ళ క్రితం 1869 లో అనాటి కె. వి. ఆర్. (కల్వకూరు వెంకటరెడ్డి) పూర్ణచంద్రోదయ ముద్రాక్షరశాల అనే మొట్టమొదటి ప్రయివేట్ ప్రింటింగ్ప్రెస్ స్థాపించారని 'బంగోరె' పాత దస్త్రాలు త్రవ్వి చెప్పాడు. అదంతా పాత చరిత్ర అనుకొంటే–

ఈనాటి మన కె. వి. ఆర్. (కల్వకూరు వెంకటరెడ్డి) బాల్యదశలోవున్న మా ప్రెస్‌ను మనసారా పెంచి పోషించి చేయూతనిచ్చి ఆదరించాడు. ఆ అమృత హృదయునికి మేమెంతో ఋణపడి వున్నాము. హఠాత్తుగా కన్నుమూసిన ఆయన దివ్యస్మృతికి ఇదేమా శ్రద్ధాంజలి.

సారథి ప్రింటర్స్,
తిప్పరాజువారివీధి - నెల్లూరు.

Andhra Pradesh State Electricity Board
Operation Circle: Nellore.

TENDER NOTICE

Sealed Tenders are invited from the registered contractors for the following work in the prescribed tender forms as to reach this office before 12.00 noon on 25-8-75 and will be opened at 3—00 P. M. hours on the same day in the presence of intending tenderers.

(1) Name of work: Manufacturing 2500 Nos. 24' Long PSCC Poles at P.S.C C. Poles Centre, Nellore.

(2) Form of Contract —L. S.—

(3) Place of Work: At P.S C.C, Poles Centre Nellore near 66/33/11 K. V. Nellore sub station

(4) Amount of E.M D.: Rs. 1,660-00

Prescribed tender specifications can be had from the office of the Superintending Engineer, Operation circle, A.P.S.E Board, Fathekhanpet, Nellore on any working day during office hours from 1-8-1975 to 17-8-1975 on payment of Rs. 5-15 towards the cost of the tender specification in the form of cash or Demand draft drawn on State Bank of Indian/Nellore in favour of the Chief Accountant/Expenditure/Operation circle/ A. P. S. E. B., Nellore Remittance towards the cost of the tender specification in any other form will not be accepted. The amount paid towards the cost of tender specification is not refundable under any circumstances.

Tenders not received in the prescribed tender specifications will be summarily rejected.

Telegraphic quotations will not be accepted and the under signed reserves the right to reject any or all the tenders received without assigning any reason.

—Superintending Engineer,
Operation: Nellore.

పి. ఆర్. ఆర్. అండ్ వి. యస్. ప్రభుత్వ కళాశాల
విడవలూరు, నెల్లూరుజిల్లా.

కాలేజి అడ్మిషన్లు

జూనియర్ ఇంటర్మీడియట్ (M. P. B. I. P. మరియు C. E. C. గ్రూపులకు) మరియు మూడుసంవత్సరముల డిగ్రీ బి. యస్. సి. జనరల్ (M. P. C. మరియు B. Z. C.) బి. కాం. కోర్సులలో తెలుగుమీడియంలో చేరదలచుకొన్న విద్యార్థులు దరఖాస్తుఫారములు వివరములు కళాశాల ఆఫీసునుండి పొందవచ్చును. జూనియర్ ఇంటర్మీడియట్ గడువు ముగింపుతేది 31-7-75. డిగ్రీగడువు ముగింపుతేది–ఇంటర్మీడియట్ పరీక్షాఫలితములు తెలిసిన 15 రోజులవరకు.

కె. సత్యనారాయణ.
ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జి, విడవలూరు 18-7-75.

సపోటా

[4వ పేజికొరవ]

నాటే విధానము

సపోటామొక్కలను నాటుటకు ఒకనెల ముందుగా మొక్కకు మొక్కకు మధ్య 10 మీటర్ల దూరము వుండునట్లు 1 మీ × 1 మీ × 1 మీ గోతులు తీసివుంచాలి. తరువాత ఈ గోతులలో 25 కి.గ్రా. పశువుల ఎరువును, నేల పైభాగపు మట్టిని వేసి, వాటిలో సపోటా అంట్లను నాటాలి.

దక్షిణ భారతదేశములో సపోటా అంట్లను సాధారణముగా జూలై నెల నుండి జనవరి నెలవరకూ పాతుతారు. వేళ్ళు నాటుకొనేవరకూ ఈ అంట్లకు ఎండదెబ్బ తగలకుండా వాటిచుట్టూ కొబ్బరి ఆకులు మొదలైనవాటితో గూడు కట్టాలి. సపోటా బండబారిమొక్క; అందుచేత కొద్ది నీరుతో కూడా అది బ్రతుకుతుంది. కొద్దిపాటి క్షార గుణము కలిగిన నేలలోకూడా సపోటా మొక్కలు పెరుగుతాయి. ఉప్పునీటినికూడా తట్టుకొనే కొద్దిరకముల పండ్లమొక్కలలో సపోటా ఒకటి.

ఎరువులు

సపోటామొక్కలకు కావలసినఎరువులు కూడా తక్కువే. మొక్కలను నాటుటకు ముందు గోతులలో వేసిన 25 కి. గ్రా. పశువుల ఎరువుకాక, ఏడాదికి ఒక్కొక్క మొక్కకు 20 కి గ్రా. వంతున పశువుల ఎరువు సరిపోతుంది.

బాగా ఎదిగి, కాపుకాచే సపోటా మొక్కకు 200 కి. గ్రా. పశువుల ఎరువు, 2 కి గ్రా. అమోనియం సల్ఫేటు, 2 కి గ్రా. సూపర్‌ఫాస్ఫేటు, 12 కి గ్రా. మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ఆగస్టు మాసములో వేయాలి. సపోటామొక్కలు కాపువచ్చుటకు ముందు మొక్కల వరుసల మధ్య లాభదాయకముగా కూరగాయలను పండించవచ్చును.

సపోటా మొక్కలను నాటిన మూడు లేక నాలుగు సంవత్సరములకు కాపు ప్రారంభమౌతుంది. అయితే, భారీయెత్తున 8వ సంవత్సరము నుండి కాస్తాయి. సపోటామొక్కలు 50 సంవత్సరములకు పైగా బ్రతుకుతాయి. పై కొమ్మలు బాగా వ్యాపించినకొలదీ ఎక్కువ కాపు కాస్తాయి.

ఎక్కువగా కాపుకాసే కో - 2 వంటి సపోటారకములు 48 మొక్కలు కలిగిన ఒకఎకరం నేలకు ఏడాదికి 10,000కి.గ్రా. పండుతాయి. ఒక కిలో సపోటాపండ్ల ఖరీదు కనీసం 50 పైసలు అనుకొన్నా ఎకరం ఒక్కంటికి మొత్తము ఆదాయము రూ. 5000, నికరాదాయము రూ. 4,500 వుంటుంది.

దక్షిణప్రాంతములో సపోటామొక్కలకు చీడల, తెగుళ్ళ ప్రమాదము లేదనే చెప్పాలి. [ఐ. సి. ఎ. ఆర్.]

జీలుగ

(4వ పేజీకొరవ)

పంటదిగుబడి

1974 వేసవిలో జీలుగను పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగించి వరిపంటపై పరిశీలనలు కొనసాగించారు. ఇప్పుడున్న 9 2 వున్న నేలలో ఈ పరిశీలనలు జరిగాయి. ఏ విధమైన పచ్చిరొట్ట ఎరువూ వేయని నేలలో హెక్టారుకు వరుసగా 0,40,80, మరియు 120 కి. గ్రా. నత్రజనినిచ్చే ఎరువునువేసి పంటను పరిశీలించారు. అదే విధంగా జీలుగను పచ్చిరొట్ట ఎరువుగా వేసిన నేలలోకూడా వరుసగా 0,40,80 మరియు 120 కి. గ్రా. నత్రజనినిచ్చే ఎరువునువేసి పంటను పరిశీలించారు. ఈ పరిశీలనకు 35 రోజుల వయస్సు కలిగిన ఐ.ఆర్. 8-68 రకం వరినారును ఉపయోగించారు. వరినారును ఊడ్చుటకుముందు ఆఖరుసారి దమ్ము చేసే సమయములో హెక్టారుకు 30 కి. గ్రా. వంతున భాస్వరము, పొటాషునిచ్చే ఎరువులను, 25 కి. గ్రా. జింక్ సల్ఫేటును వేశారు.

వరినారును నాటే విధానము

నత్రజని ఎరువును మాత్రం రెండు సమాన భాగములుగాచేసి ఒకభాగమును వరినారును ఊడ్చుటకుముందు తక్కిన ఎరువులతో కలిపివేశారు. రెండవ భాగమును ఊడ్చిన 24 రోజుల తర్వాత వేశారు. వరినారును కుదురుకు 3 లేక 4 మొక్కల వంతున 15 సెం. మీ. × 20 సెం. మీ దూరములో నీరువున్న భూమిలో నాటారు. ఊడ్చిన 12 రోజుల తరువాత చేను నుండి నీటిని పూర్తిగా వదలివేసి, రెండు రోజుల తరువాత తిరిగి నీరుపెట్టారు. రెండవ మోతాదు నత్రజని ఎరువును వేయుటకు ముందు నీటిని పూర్తిగా వదలివేశారు. ఆ తరువాత పంటను కోయుటకు 10 రోజుల ముందు వరకూ చేనులో 5 సెం. మీ. లోతు నీరు వుండేటట్లు చూశారు. పంటను సుళువుగా కోయుటకువీలుగా అప్పుడు నీటిని పూర్తిగా వదలివేశారు.

నీటిసరఫరా

పంట ఎదిగే సమయములో 11 పర్యాయములు నీరుపెట్టారు. ఒక పర్యాయం కలుపుమొక్కలను తొలగించడం జరిగింది. పంటను చీడల, తెగుళ్ళనుండి రక్షించుటకై హెక్టారుకు 900 మిల్లీలీటర్ల వంతున ఎండ్రిన్‌ను పిచికారీ చేశారు. అంతేకాక 2 5 కి. గ్రా. ల తామ్ర శిలీంధ్రనాశక ఔషధమును, హెక్టారుకు 750 లీటర్లనీటిలో 20 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్‌ను కలిపి పిచికారీ చేశారు జూలై 13వ తేదీనాడు పూడ్చిన ఈపంట నవంబరు 6వ తేదీనాడు కోతకు వచ్చింది.

ఏవిధమైన నత్రజని ఎరువునూ వేయనినేలకంటె, పచ్చిరొట్ట ఎరువుగా జీలుగను ఉపయోగించిన నేల హెక్టారుకు 30 క్వింటాలుల ఎక్కువ పంట నిచ్చింది. అదే విధముగా ఏ విధమైన నత్రజని ఎరువునూ వేయని నేలకంటే హెక్టారుకు వరుసగా 40 కి.గ్రా, 80 కి.గ్రా; 120 కి గ్రా. నత్రజనినిచ్చే ఎరువులను వేసిన నేల 9 5 క్విం, 22 9 క్విం, 27.2 క్విం. ఎక్కువ పంట నిచ్చింది.

పచ్చిరొట్ట ఎరువువేసిన నేలలో స్వల్పముగా (హెక్టారుకు 40 కి. గ్రా.) నత్రజనినిచ్చే ఎరువువేసినా మంచిపంట పండినట్లు తేలింది. జీలుగను పచ్చిరొట్ట ఎరువుగా పండించి, వరదున్నిన నేలలో హెక్టారుకు దాదాపు 80 కి. గ్రా. నత్రజని సరఫరా అవుతుందని అంచనా వేయబడింది. దీనివల్ల నత్రజనినిచ్చే ఎరువుగా జీలుగను వేయుటవలన రైతులకు ఆర్థికముగా మంచిలాభము వుంటుంది.

వర్షాధారవుపత్తి

(4వ పేజీకొరవ)

తెగుళ్ళనుండి పంటను కాపాడుటకు మందులను వాడారు.

ప్రత్తిమొక్కలు 5 లేక 6 పువ్వులు పూచిన సమయములో 0.5 శాతం డైఅమోనియం ఫాస్ఫేటు ద్రావణమును హెక్టారుకు 800 లీటర్ల వంతున మొదటి పర్యాయం మొక్కలపై పిచికారి చేశారు. ఈ ద్రావణమును చల్లినప్పుడు తేలిక జల్లువర్షములో తడిసిన మొక్కలవలె ప్రత్తిమొక్కలు కనిపించాలి మొదటి పర్యాయం ఈ ద్రావణమును చల్లిన మూడు వారముల తరువాత ఇదే మోతాదులో రెండవ పర్యాయం చల్లాలి.

డైఅమోనియం ఫాస్ఫేటు మోతాదు

4 5 లీటర్ల నీటికి 225 గ్రాముల డైఅమోనియం ఫాస్ఫేటును కలపాలి. ప్రత్తిమొక్కల పరిమాణమునుబట్టి హెక్టారుకు 800 నుండి 1000 లీటర్ల ద్రావణము కావలసివుంటుంది.

1971, 1972 సంవత్సరములలో వర్షాధారంతో పండించి, ఆ పిన వకీ నను సరించి డైఅమోనియం ఫాస్ఫేటు ద్రావణమును చల్లుటవలన మంచి ఫలితములు లభించినట్లు తేలింది 1971 లో పాలసరి వర్షపాతము 464 సెం. మీ కాగా, 1972 లో 817 సెం. మీ.

1972 లో వర్షపాతము ఎక్కువగా వుండుటచేత పి. ఆర్. ఎస్ –74 రకం ప్రత్తి 1971 లో పండిన పంటకు మూడురెట్లు పండింది. అదేవిధముగా 'బూరి ఎల్ –147' రకం ప్రత్తి రెట్టింపు ఎక్కువ పండింది.

ప్రతి హెక్టారుకు ఉపయోగించవలసిన డైఅమోనియం ఫాస్ఫేటు స్వల్పమగుటచే ప్రత్తిని పండించే రైతులకు ఇదిలాభదాయకమైనది. 0.5 శాతం కంటె ఎక్కువ శాతం డైఅమోనియం ఫాస్ఫేటును ఉపయోగించినట్లయితే ఆకులు ఎండిపోయే ప్రమాదం వుంటుంది. అందుచేత రైతులు దీనిని శ్రద్ధగా గమనించాలి అవసరమైనట్లయితే మూడవ పర్యాయముకూడా ఈ ద్రావణమును చల్లవచ్చును.

సినిమావార్తలు

(9వ పేజీకొరవ)

చిత్రపరిశ్రమ స్వయంసమృద్ధి కావాలని రామారావు అభిప్రాయం

ఎన్. టి. ఆర్. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రారంభించబోయే ఈ సంస్థలో మొదట 20 మంది యువకులు, 15 మంది యువతులకు శిక్షణ యిస్తారట.

తెలుగుదేశంలో చిత్రపరిశ్రమ నేర్పాటు దానికి ఈ ప్రయత్నాన్ని దోహదం కల్గిస్తాయని ఆశిద్దాం.

గూడూరులో సినీ సంగీతకారులు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం వంటి గాయకుల భవిష్యత్తుకు బాటలువేసే పాటల పోటీలు వగైరా కార్యక్రమాల్లో వదహారేళ్ళుగా గూడూర్లో ఉత్సాహవంతంగా నిర్వహించబడుతున్న కళిదాస కళానికేతన్ 11, 12 తేదీల్లో టి. టి. డి. మైదానంలో వార్షికోత్సవాలు జరపుకున్నది. ఈసారి వట్టి పాటలపోటీలే కాకుండా, ఈ సంస్థ నిర్మించిన శాశ్వత రంగస్థలవేదిక ప్రారంభోత్సవంకూడా జరిగింది; బాలసుబ్రహ్మణ్యం రిబ్బన్ కత్తిరించారు. సభకు జి. వ. చేర్మన్ నేనటూరు గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షించారు; సంస్థ అధ్యక్షుడు ఎస్. నానబాషా స్వాగతించారు. గూడూరు సమితి రాజు సి. సి. ఆర్! గోపాలరెడ్డి, కవిపండితుడు ముదిగొండ మాచార్యులు ప్రసంగించారు. సభానంతరం పాటల పోటీలు జరిగాయి.

మర్నాడు–12 తేదీ– సంగీతదర్శకుడు రమేష్‌నాయుడికి సన్మానం. వాకాటి రమణారెడ్డి అధ్యక్షించారు. బాలసుబ్రహ్మణ్యం సన్మానితుణ్ణి పరిచయంచేశారు.

పోటీల్లో గెలుపొందినవారికి వకీ రోటారమణి బహుమతులు పంచిపెట్టింది. లలిత సంగీతంలో ఎన్. నరేశ (సంగం జాగర్లమూడి), సి. అక్బర్ (సిమెంట్‌నగర్); జానపద సంగీతంలో టి. జయకర్ (గూడూరు), కె. గీత (హైదరాబాదు); సినిమా సంగీతంలో ఎన్. నరేశ (సంగం జాగర్లమూడి), పి. సీత (కావలి) ప్రథమ ద్వితీయ బహుమతులు పొందారు.

మంత్రి రాజమల్లు

[5వ పేజీకొరవ]

తర్వాతకూడా ఆ పాడుబడిన స్థితిలోనే వుండటంటే, ప్రభుత్వ నిరాదరణే అందుకు కారణం. ప్రస్తుతం ఈ ఆస్పత్రిలో 30 పడకలున్నాయట; కాని 75 మందిరోగులు వుండవలసివస్తున్నది. అంత రద్దీతో ఆస్పత్రి ఎంత శుభ్రంగా సౌకర్యంగా వుంటుందో వూహించుకోవచ్చు.

గూడూరు పౌరులు, రోటరీ లయన్స్ క్లబ్బులవంటి సంస్థలు యథాశక్తి అభివృద్ధి కార్యక్రమాలకు సహాయపడుతూనే వున్నారు. కాలేజి పెట్టుకున్నారు; టవున్ హాలు నిర్మాణానికి పూనుకున్నారు; ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఆస్పత్రి అభివృద్ధికి వుదారులైన ఏదాతైనా ముందుకొస్తే సంతోషమే; కాని 2½ లక్షలిస్తేనే అభివృద్ధికి పూనుకుంటామని మంత్రి షరతు పెట్టడం భావ్యంకాదు. తగిన వైద్య సౌకర్యం కల్పించడం ప్రభుత్వ విధుల్లో ప్రధానమైనదని మంత్రిగారు విస్మరిస్తే ఎట్లా?

కోటలో రాజమల్లు

మధ్యాహ్నంవరకు నెల్లూరు, గూడూరుల్లో సందడి కల్గించిన ఆరోగ్యశాఖమంత్రి శ్రీ రాజమల్లు మధ్యాహ్నంనుండి కోట, వాకాడు, విద్యానగర్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజమల్లు వ్యవహారం ఎక్కడైనా చిటపటగా చెటపటగా, దొడుగ్గా దూకుడుగా వుంటుంది.

కోటసమితిలో సభ; ఎం. ఎల్. ఎ. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. సమితిరాజు శ్రీ ఎల్. సి. మంత్రిని స్వాగతిస్తూ, కోట ఎల్. ఎఫ్. ఆస్పత్రిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని



విద్యానగర్ రోటరీక్లబ్ పక్షంగా సబ్‌కలెక్టరు దానంను సన్మానిస్తున్న జనార్దనరెడ్డి.
నవ్వులో నిల్చిపోయి
నట్లున్నారు యిద్దరూ!

30 పడకలతో అభివృద్ధి చేయవలసిందిగా కజ్ఞప్తి చేశారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సమితి ఆదాయం ఖర్చులో సగంకూడాలేదని, వైద్యశాలల ఖర్చును భరించలేకున్నదని, సమితిలోని ఆస్పత్రులను వైద్యశాఖ క్రిందకు తీసుకోవాలని కోరారు. వాకాడు సర్పంచ్ శ్రీ నూపిలి రామరాఘవరెడ్డి సమితి కార్యక్రమ సమీక్ష చేశారు.

మంత్రిగారు సమితి వైద్యసిబ్బంది సమావేశంలో వుపన్యసించారు. మహిళా సంక్షేమ కేంద్రానికి ప్రారంభోత్సవంజరిపి, మహిళామండలి భవనానికి శంకుస్థాపన చేశారు. స్థానిక ఎల్. ఎఫ్. ఆస్పత్రిని సందర్శించారు. డాక్టరు ఎల్. శేషమనాయుడు ఆస్పత్రి పరిస్థితి మంత్రిగారికి వివరించారు.

జమీన్ కొత్తపాళెం హరిజనుల గోడు

మధ్యలో ఒక వుడుకుమిడుకు కథ!

జనార్దనరెడ్డి, కుమారస్వామిరెడ్డిగార్లు మంత్రిని వాకాడునుండి జమీన్‌కొత్తపాళెం పట్టుకపోయారు. అక్కడ గుంటపోరంబోకులో వున్న తాటిచెట్ల ఆకును హరిజనులు కొట్టుకున్నారట; పంచాయతీ వాళ్ళమీద పోలీసు రిపోర్టు చేసింది. ఆ హరిజనులొచ్చి మంత్రికి లబోదిబోమని మొరపెట్టుకున్నారు. ఆ వూళ్ళోనే యాభై అరవై ఎకరాలున్న ఒక రెడ్డిగారు మూడు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగుచేస్తుండినాడట. ఆతనిని ఆ భూమినుండి తొలగించారు. అయినా ఆతను తిరుగా ఆ భూమిని ఆక్రమించుకొని పైరు పెట్టాడు. భూస్వామి ప్రభుత్వ వుత్తరువులను ధిక్కరిస్తే రిపోర్టులేదు గిపోర్టు లేదు; పేద హరిజనుడు అవసరంకొద్దీ నాలుగు తాటాకులు కొట్టుకుంటే పోలీసు రిపోర్టా అని మంత్రిని నిలదీసి అడిగారు. హరిజనులమీద చర్యతీసుకోవద్దని పోలీసుకు మంత్రిగారు ఆదేశించారు. అంతేగాదు, భూస్వామిని (ఆ రైతు శేషంరెడ్డి నాగిరెడ్డి అన్నారు) ఆ పొలంనుండి వెంటనే తొలగించి, పైరును పీకివేసి, ఆ పొలాన్ని హరిజనుల కివ్వవలసిందిగా మంత్రి సబ్ కలెక్టరుకు చెప్పారు. పైరు పీకేయడం ఆ క్షణంలోనే ప్రారంభమైంది.

మన రైతు సోదరులకు ఇంకా కాలము, లోకము తెలియడంలేదు. యాభై అరవై ఎకరాలుండే ఆసామి పేదవాడికి చెందవలసిన బంజరుభూమిని ప్రభుత్వ ఆజ్ఞలను కూడా ధిక్కరించి దిగమింగి కూర్చోవడమేమిటి? ప్రభుత్వాధికార్లు దాన్ని సహించి వూరుకోవడమేమిటి? అన్యాయం.

హరిజనులు పేదవారు కావచ్చు; పంచాయతీ అనుమతిలేకుండా తాటాకు కొట్టుకోవడం తప్పుకాదా? క్రమశిక్షణ నుండి ప్రధాని ఆశిస్తున్న క్రమశిక్షణకు ఇది భంగంకాదా? హరిజనులమీద చర్య తీసుకోవద్దని రాజమల్లుగారు చెప్పడం వుదారంగానేవుంది; అనాటనే అనుమతిలేకుండా అటువంటి పనులు చేయవద్దని హరిజనులకు కూడా హితవు చెప్పివుంటే ధర్మంగా వుండేది కాదంటారా?

విద్యానగర్ రోటరీ

రాత్రి విద్యానగర్ రోటరీ కొత్త కార్యవర్గ పదవీ స్వీకారోత్సవం; మంత్రి రాజమల్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రోటరీ క్లబ్బులు చేస్తున్న వైద్యసేవను రాజమల్లు ప్రశంసించారు.

ప్రారంభంలో క్లబ్బు కార్యదర్శి శ్రీ బాబా నివేదిక చదివారు. విరమిస్తున్న అధ్యక్షుడు శ్రీ నూపిలి రామరాఘవరెడ్డి క్లబ్బుపక్షంగా కోట ఆస్పత్రిలో మైక్రోస్కోపుకు మూడువేల రూపాయల విరాళం వసూలుచేసి యివ్వగలనని వాగ్దానం చేశారు. నెల్లూరుక్లబ్బు మాజీ అధ్యక్షుడు, సీనియర్ రోటేరియన్ శ్రీ జె. వి. రెడ్డి విద్యానగర్ క్లబ్బు నూతన కార్యవర్గంచేత పదవీ స్వీకారం చేయించారు. గూడూరు, నెల్లూరు రోటేరియన్లు శ్రీయుతు టి. డి. రెడ్డి, బి. వెంకయ్య, కొండా గోపాలరెడ్డి వుపన్యసించారు. విద్యానగర్ రోటరీ స్థాపక అధ్యక్షుడు శ్రీ జనార్దనరెడ్డి నేత్రశిబిర నిర్వహణలో అనుపమానంగా సహకరించిన సబ్‌కలెక్టరు శ్రీ దానం, రిటైరవుతున్న ప్రిన్సిపాల్ శ్రీ వై విశ్వనాథం గార్లను సన్మానించారు. విశ్వనాథంగారికి జనార్దనరెడ్డి చేతికర్ర బహూకరించారు కాని; కర్ర పోటేసుకోవలసిన స్థితిలోలేదు విశ్వనాథం! ఆయనలో ఇంకా యువకోత్సాహంవుంది! పద్మశ్రీ బి వి కృష్ణారెడ్డిగారు ఆశీర్వచనాలు పలికారు.

క్లబ్బు కొత్త అధ్యక్షుడు శ్రీ ఎల్. పద్మనాభరెడ్డి క్లబ్బు పక్షంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలమని, ముఖ్యంగా క్లబ్బు భవన నిర్మాణానికి ప్రయత్నించగలమని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణలో నిండువిందు (టిఫిన్) విందుతో కార్యక్రమం పరిసమాప్తమైంది.

విద్యానగర్ రోటరీ కొత్త కార్యవర్గం, ఎల్. పద్మనాభరెడ్డి – అధ్యక్షుడు; దువ్వూరు రామకృష్ణారెడ్డి-ఉపాధ్యక్షుడు; డి రామచంద్రారెడ్డి-కార్యదర్శి; ఎ. ఎల్ ఎస్ నారాయణరావు – జాయింట్ సెక్రెటరీ; డి వెంకటకృష్ణారెడ్డి-ట్రెజరర్; కె. రామకృష్ణారెడ్డి-సార్జెంట్ ఎట్ ఆర్మ్స్.

ఇదీ నెల్లూరు

[3వపేజీకొరవ]

166; నెల్లూరు టౌను-లక్ష 33 వేలా 590.

గూడూరు తాలూకా-లక్ష 73 వేలా 465; టౌను-33 వేలా 778.

సూళ్ళూరుపేట తాలూకా-లక్ష 34 వేలా 694; టౌను - 12,757; నాయుడుపేట-9,664.

వెంకటగిరి తాలూకా-లక్ష 12 వేలా 871; టౌను-17,546.

రాపూరు తాలూకా-లక్ష 12 వేలా 192. ఆత్మకూరు-లక్ష 59 వేలా 567. ఉదయగిరి-లక్ష 36 వేలా 781. కావలి – లక్ష 79 వేలా 416; టౌను-23616. కోవూరు-2 లక్షలా 37వేలా 465, టౌను-16,846.

ఇక విద్యావిషయంచూద్దాం- మొత్తం జనాభాలో 26.8 శాతం అక్షరజ్ఞానంకల్గిన మన జిల్లాలో 892 గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు, 73 గ్రామాల్లో అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళు, 91 గ్రామాల్లో హైస్కూళ్ళు ఉన్నాయి. టౌన్లు ఈ లెక్కలోకి రాలేదు

గూడూరుతాలూకా గ్రామాల్లో మూడు, ఆత్మకూరు, కావలి, కోవూరు తాలూకా గ్రామాల్లో ఒక్కొక్కటి కాలేజీలున్నాయని సెన్సస్ బుక్ చెప్తుంది. ఈ లెక్కయేమిటో అర్థంకావడంలేదు. గూడూర్ను మినహాయిస్తే ఆ తాలూకాలో ఉన్నది వాకాడు కాలేజి ఒక్కటే; ఓరియంటల్ కాలేజిని కూడా కలుపుకుంటే రెండు. మరి మూడవది ఎక్కడుంది? పోతే ఉదయగిరి, కోవూరు, సూళ్ళూరుపేట, నాయుడుపేట జూనియర్ కాలేజీలు సెన్సస్ నాటికి ఏర్పడలేదు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 154 వైద్యశాలలున్నాయని సెన్సస్ లెక్క. అందులో 24 హాస్పిటల్లు; 102 డిస్పెన్సరీలు; ప్రాథమికారోగ్య కేంద్రాలు వగైరాలు 31. ఒక్క వెంకటగిరి తాలూకాలో తప్ప, మిగతా అన్ని తాలూకాల్లోనూ హాస్పిటల్సున్నాయి. వైద్యసౌకర్యాలు హెచ్చుగా వున్న తాలూకాలు-నెల్లూరు, గూడూరు; తక్కువగా వున్న తాలూకా వెంకటగిరి

1971 నాటికి కరెంటు సౌకర్యాన్ని పొందిన గ్రామాలు 405 మాత్రమే! టౌను పరిసరప్రాంతాల్లో వున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం బాగా లభించింది. మారుమూల గ్రామాలు చీకటికొంపలుగానే వుండిపోయాయి. ఈ తేడా చూడండి- నెల్లూరుతాలూకాలోని 122 గ్రామాలగ్గాను 90 కి కరెంటువుంటే, ఉదయగిరి తాలూకాలోని 118 గ్రామాలగ్గాను 46 కే కరెంటువుంది.

జిల్లామొత్తంమీద 9 లక్షలా 56 వేలా 712 ఎకరాలు సాగుబడి అవుతున్నాయి. 4 లక్షలా 62 వేలా 180 ఎకరాలు బంజరు భూములున్నాయి. కావలి తాలూకాలో ఎక్కువ భూమి సాగుచేయబడ్తూంది. తర్వాతస్థానం నెల్లూరిది. కడపటిస్థానం వెంకటగిరిది. సాగుకు లాయకీ అయిన బంజరుభూములు ఉదయగిరి, వెంకటగిరి తాలూకాల్లో జాస్తిగా వున్నాయి.

ఈ లెక్కలనుబట్టి తేలేదేమిటంటే-మన జిల్లా అన్నివిధాలా వెనుకబడివుంది. మొత్తంగ్రామాల్లో 15 శాతానికి కనీస విద్యాసౌకర్యాలైనా లేవు. ఆరామరిగ్గా వంద వరకువున్నాయి. ఒక్కగా నొక్క వైద్యశాల వుంది. విద్యుచ్ఛక్తి 36.8 శాతం గ్రామాలకే లభ్యమవుతూంది. రోడ్డుకవాటా సౌకర్యాలు 38 శాతం గ్రామాలకున్నాయి. పరాపరివ ప్రతిగ్రామంలోనూ 48 శాతం భూమి సాగుబడికావడంలేదు.

, , ,

అనగనగా ఒకరాజు, ఆ రాజుకు ఏడుమంది కొడుకులన్నట్లు మన జిల్లాకు ఏడు టౌన్లున్నాయి. అందులో నటానికి టౌన్లని చెప్పుకోదగ్గవి మూడే-నెల్లూరు, గూడూరు, కావలి. మిగతావి పంచాయితీ పాలనలో వున్న టౌన్లు కాని టౌన్లు. తాలూకా కేంద్రం కూడా కాని నాయుడుపేటకూడా టౌనుశ్రీ అనే జమ అయ్యింది. ఆ 'టౌను'కు మొన్నమొన్నటి దాకా మంచినీళ్ళయ్యాడా గతి వుండేదికాదు. ఇటీవల కొళాయిలు బిగించారు కానీ, అవెప్పుడు కనికరిస్తాయో భగవంతుడికే ఎరుక!

ఈ ఏడు టౌన్లలో 2 లక్షలా 53 వేలా 797 మంది నివసిస్తుంటే, మొత్తం 99 వైద్యశాలలు మాత్రమే వున్నాయి. వాటిలోవున్న పడకల సంఖ్య 1270. అంటే హెచ్చుతక్కువ రెండువందలమందికొక బెడ్ అన్నమాట!

ఇక కాలేజీలు – 1971 నాటికి ఐదు కాలేజీలే లెక్కకొచ్చాయి. నెల్లూరు సర్వోదయ, వి. ఆర్. లాకాలేజి, కావలి వి. జి. కేంద్రం ఆనాటికి స్థాపించబడలేదు. నెల్లూరులో 21 టైపురైటింగ్ ఇన్స్‌టిట్యూట్లు 10 షార్ట్‌హ్యాండ్ ఇన్స్‌టిట్యూట్లు వున్నాయని సెన్సస్ లెక్క. సదరు వ్యాపారం ఈనాడు రెండింతలై వుంటుంది.

ఈ సప్తపట్టణాల్లో 31 హయ్యర్ సెకండరీ స్కూళ్ళు, 8 మిడిల్ స్కూళ్ళు, 110 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. సరాసరిన 10 వేల జనాభాకు 1.2 హైస్కూళ్ళు 0.3 మిడిల్‌స్కూళ్ళు, 4.3 ప్రయిమరీ స్కూళ్ళు వున్నాయని తేల్చారు.

పారిశ్రామికంగా జిల్లాఎదుగూబొదుగూ ఎరుగనివిధంగా వుందని ప్రభుత్వం ప్రచురించిన సెన్సస్సే ఒప్పుకుంటూంది. మనకు దిగుమతవుతున్నసరుకుల జాబితాలో సిమెంటుమొదలు బీడీ ఆకుదాకావున్నాయి. ఎగుమతులు మాత్రం మట్టసంగా మైకా, ధాన్యం, తమలపాకులు, నిమ్మకాయలు, చేనేత చీరలు, మిరపకాయలు, నూలు వగైరాలని పేర్కొనబడింది. నెల్లూరు, కావలి, నాయుడుపేట, గూడూరు జిల్లాలోని ముఖ్య వ్యాపారకేంద్రాలుగా చెప్పబడ్డాయి.

మన టౌన్లలో 29 బ్యాంకులు, 8 వ్యవసాయ పరపతి సంఘాలు, 23 వ్యవసాయేతర పరపతి సంఘాలు వున్నాయని లెక్క తేల్చారు. ఒక్క నెల్లూరు టౌన్లోనే 16 బ్యాంకులు, 14 వ్యవసాయేతర పరపతి సంఘాలు వున్నాయన్నారు

ఇప్పటికే ఈ అంకెల సంకుల సమరం జాస్తియయినట్లుంది ప్రస్తుతానికి ఇవుడాం.

---

70 ఏళ్లనాటిమాట

(3వ పేజీ కొరవ)

రహిమాన్ సాహెబు, ఎం. రామానవరెడ్డి వగైరా ముఖ్యులు తీర్మానాలు ప్రతిపాదించారు. వాటిలో కొత్తగా చెప్పుకోదగినవి టూ ఏమీలేవు. స్వదేశీఉద్యమాన్ని బలపరుస్తూ, "జనులందరు విదేశీ వస్తువులను కొనుటకు బదులు స్వదేశీ వస్తువులనే కొనవలెనని" తీర్మానించారు.

—ఇతరులంటే ఎక్కువగా చెప్పుకోవల్సి వేమీలేదు.

1909 లో ప్రారంభమైన ఈ జిల్లా కాన్ఫరెన్సులు క్రమంగా ఏటేటా జరిగినా, మొదట్లో వున్నంత ఉత్సాహం కార్యదీక్ష రాను రాను క్షీణించాయేమోనని పిస్తుంది. దీన్ని అరంభశూరత్వం అనలేము కానీ, ఈ కాన్ఫరెన్సుల్లో సత్ఫలితాలంతగా కనపడ్డంలేదనే నిరాశానిస్పృహలు కారణమై వుండవచ్చు. ఏటేటా సమావేశాలు జరపడం, తీర్మానాలు చెయ్యడమైతే చేస్తున్నారుకానీ, ప్రభుత్వం వీటికి అంత ప్రాధాన్యం యివ్వడంలేదన్న అభిప్రాయం జిల్లావాసుల్లో కలిగివుండవచ్చు. ప్రతి కాన్ఫరెన్సులోనూ ప్రతినిధులు కోరుతున్న కోరికలేవీ నెరవేరకపోవడం వారిలో నిరుత్సాహాన్ని కల్గించిందేమో!

కారణాలేవైతేనేం-1913లో జరిగిన ఐదవ జిల్లాకాన్ఫరెన్సు తర్వాత రెండేళ్ళపాటు మనజిల్లా మూగపోయింది. 1914, 1915 ల్లో ఏ సందడీ మూలేదు.

1916 అక్టోబరు 28 తేదీ జరిగిన ఆరవ జిల్లా కాన్ఫరెన్సులో ఆహ్వాన సంఘాధ్యక్షుడు వావిలకొలను నరసింగరావు తన స్వాగతోపన్యాసంలో వర్మగర్భంగా అన్నమాటలు గమనించదగ్గవి. ఏర్పాటువేరోద్దిమన వ్యక్తిగత వైషమ్యాలను మరచిపోవాలి; జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చెయ్యాలి; ఒకేధ్యేయంతో అందరం కలసికట్టుగా పనిచెయ్యాలి-అన్నాడాయన. రెండేళ్ళపాటు జిల్లా కాన్ఫరెన్సులు జరక్కుండా పోవడానికీ దీనికీ ఏమైనా సంబంధం వుండేమో తెలియదు. బిస్మిల్లా ప్రపంచయుద్ధం అవరోధమైందేమో!

ఆరవ జిల్లాకాన్ఫరెన్సుకూడా మొక్కుబడిగా సాగింది. జిల్లాకాన్ఫరెన్సులు మొదలైననాటినుండి అత్యంతోత్సాహంతో పాల్గొంటూ, వివిధవిషయాలపై చర్చలు తీర్మానాలుచేస్తూ, అందరికీ తలలో నాలుకవలె మెలుగుతూ దిన వెలవాడ పట్టాభిరామరెడ్డి స్వర్గస్థుడుకావడం ఈ కాన్ఫరెన్సు తిరగలేదు. ఆయన మరణానికి, వి ఆర్. హైస్కూలు స్థాపకుడు నుంకు నారాయణస్వామి చెట్టి మరణానికి ప్రగాఢ సంతాపం తెలియజేసింది కాన్ఫరెన్సు.

'హోంరూలును గురించి నేను ప్రస్తావిస్తున్నందుకు మీరు భయపడకోకండి'-అంటూ నరసింగరావు హోంరూలు ఉద్యమాన్ని గట్టిగా బలపర్చాడు; అది బ్రిటీష్ వారితో సంబంధం తెగతెంపులు చేసుకోవడం కాదన్నాడు.

మరునాడు 'ఆంధ్ర కాన్ఫరెన్సు' నెల్లూర్లో జరగబోతోంది గనుక ప్రత్యేకాంధ్ర రాష్ట్రం గురించి మన అభిప్రాయం నిర్ద్వంద్వంగా ప్రకటించాల్సిన సమయమిది-అంటూ నరసింగరావు, పరిపాలనా సౌలభ్యందృష్ట్యా గ్రామక్షేమం దృష్ట్యా తక్షణమే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం యేర్పడాలని వాదించాడు.

ఇక మిగతావిషయాలన్నీ పాతవే; ప్రతి సంవత్సరం చిలకపలుకుల మాదిరి చెప్పునవే.

ఈ ఆరవ జిల్లా కాన్ఫరెన్సుకు సభాధ్యక్షుడు కె వెంకటరెడ్డినాయుడు అయిన ఉపన్యాసంలోకానీ, తర్వాత జరిగిన ప్రతినిధుల చర్చలు, తీర్మానాల్లో కానీ ప్రత్యేకంగా చెప్పుకోదగినవి అట్టేలేవు.

జిల్లావార్తలు

(తెవపేజి కొరవ)

అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం- వ్యవహారాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ అన్ని విధాల వృద్ధికు ప్రకటిస్తూ తీర్మానించింది. వ్యవసాయ స్వామ్యాన్ని పరిరక్షించేందుకు, అరాచక శక్తులను అణచేందుకు, సామాన్య ప్రజల ఆర్థిక జీవనం మెరుగుపరచేందుకు వ్యవహారాన్ని ఇందిరాగాంధీ తీసుకొంటున్న అన్ని చర్యలను ఏకగ్రీవంగా బలపరుస్తున్నాము-అనే తీర్మానాన్ని అధ్యక్షుడు వ్యవహారాలతో పెట్టగా, హర్షధ్వానాలతో అందరూ ఆమోదించారు.

జిల్లాలో వ్యవహారానికి వచ్చినను ప్రకటించిన మొదటి సమితి ఇది.

గూడూరు స్కూలు భవనం-లయన్స్‌క్లబ్

ఈ వారం అన్ని గూడూరు వార్తలే అయ్యాయి!

డాక్టర్ సి ఆర్. రెడ్డి. వారి సోదరుల ఔదార్యంతో లయన్స్ క్లబ్ సేవా పథకం క్రింద 52 వేల రూపాయలతో నిర్మింపబడిన మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు భవనానికి మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 11 తేది వ్యవహారోత్సవం జరిపారు. 1849 లో సర్వేపల్లి తాలూకా కచ్చేరిగా వుండిన ఈ భవనం శ్రీ సి. వి. కృష్ణయ్య కమిషనర్ అప్పారావుగారలుకూడా మాట్లాడారు.

స్కూలు భవనంలో ఒకవైపు దాతల శిలావగ్రహము; ఇంకోవైపు "1849 ఎ డి. సర్వేపల్లి తాలూకా కచ్చేరి" అని వున్న పాత ఫలకము మువ్వటగా అమర్చడ్డాయి.

• • •

లైన్స్‌క్లబ్ సూత్రకార్యకర్తల పదవీస్వీకారోత్సవంకూడా ఆ రోజే జరిగింది. అధ్యక్షులు కె. వి. సుబ్బాయుడు, కార్యదర్శి వై. జె ప్రతాపరెడ్డి, కాయింట్ సెక్రెటరీ డాక్టరు బి.ఎస్ ఆర్. ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఎ. దశరథరావయ్య, కోశాధికారి ఎస్ చంద్రశేఖర్‌గార్లచేత శ్రీ సి. వి. కృష్ణయ్య పదవీస్వీకారం చేయించారు.

మంత్రి ఆనం వెంకటరెడ్డి, ఎం పి. జనార్దనరెడ్డి, పి ఎ. మదరసాహెబ, కె వి. రమణయ్య ప్రభృతులు వుపన్యసించారు. ఈ సభలో కాను రావూరు జూనియర్ కాలేజికి వాద్గానం చేసిన 75 వేలలోకి, 25 వేల రూపాయల చెక్కును శ్రీ సి. వి. కృష్ణయ్య మంత్రికి అందజేశారు. వక్తలందరూ ఆయన వదాన్యాన్ని ప్రశంసించారు.



గూడూరులో 52 వేల రూపాయలతో శ్రీమతి దిల్లకూరు శేషమ్మ పేర నిర్మింపబడిన మునిసిపల్ ఎలిమెంటరీస్కూలు భవనం.

తర్వాత స్కూలుగా మారి, శిథిలమై, పిల్లల ప్రాణాలకేముప్పుగా పరిణమించగా మునిసిపల్ కమిషనర్ శ్రీ అప్పారావు విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది; డాక్టర్ సి. ఆర్. రెడ్డి తనవర్యవేక్షణలో పూర్తిచేశారు. ఈ భవనానికి సి. ఆర్. రెడ్డి గారి తల్లి శ్రీమతి శేషమ్మ పేరు పెట్టబడింది.

నేపథ్యగాయకుడు శ్రీ ఎన్. పి బాల సుబ్రహ్మణ్యంగారి ప్రార్థన సదస్యులను సామ్యశీలనేసింది. డాక్టర్ సి. ఆర్. రెడ్డి లయన్స్ క్లబ్ 17 ప్రజాసేవాపథకాలను సమీక్షించింది సహకరించిన దాతలందరికీ నమస్కరించాడు. స్కూలు భవననిర్మాణంలో కమిషనర్ శ్రీ ఎన్. అప్పారావు ప్రోత్సాహం సహకారాలను ప్రశంసించాడు. శ్రీయుతులు వాకాటి రమణారెడ్డి, కసిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అసోసియేషన్ అధ్యక్షుడు కె వి. సుబ్బారావు ప్రభృతులు డాక్టర్ సి. ఆర్. రెడ్డి దాతృత్వాన్ని, కమిషనర్ అప్పారావు సేవలను అభినందిస్తూ మాట్లాడారు.

మంత్రి వెంకటరెడ్డిగారు వుపన్యసిస్తూ, విశ్వసారులైన గూడూరు మైకా ధనాఢ్యులు ప్రజాసేవా కార్యక్రమాలకు దాతలు కావాలని విజ్ఞప్తిచేశారు. స్కూలు భవనాన్ని కట్టించి యిచ్చిన సి. ఆర్. రెడ్డిని, ప్రజాసేవాపథకాలను చేపట్టిన లయన్స్‌క్లబ్బును అభినందించారు.

రాపూరు జూనియర్‌కాలేజి దాత,

ముత్తుకూరు ఎన్నిక

సెంటరు ప్రాథమికోపాధ్యాయ ఎన్నిక 19 తేది జరిగింది. పొట్టెంపాడు హెడ్మాస్టరు శ్రీ బి రాజయ్య అధ్యక్షత్వాడు కిపర్స్ యూనియన్ అభ్యర్థి శ్రీ ఎ. బి లోకసింగ్‌కు 33, ఫెడరేషన్ అభ్యర్థి శ్రీ బి రామకృష్ణయ్యకు 6 ఓట్లు వచ్చాయి; లోకసింగ్ 27 ఓట్ల తేడాతో గెల్చాడు సమితి ఫెడరేషన్ కార్యదర్శి పి లక్ష్మీనారాయణగారి స్వస్థానం ఇది!

పొదలకూరు బిందు

జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడుగా ఎన్నికైన తమ పెసిడెంటు శ్రీ కాకాని రమణారెడ్డిని, సమితి సిబ్బంది 15 తేది కమ్మని విందుతో సన్మానించింది. అభినందన సభకు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు

పరిపాలనాదక్షత, సేవానిరతులు రమణారెడ్డిగార్ని ఈ పదవికి ఆకర్షించి చేయగలిగిన సంజీవరెడ్డి, బి. కాం. కార్యదర్శి సి. వి. శేషారెడ్డి, బి. డి. ఓ. పట్టాభిరామయ్య, వి. డి. ఓ.-ఆర్. ఆర్. సింగ్ ప్రభృతులు ప్రశంసోపన్యాసాలు చేశారు.

రమణారెడ్డి సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విధంగానే ఇకముందుకూడా ప్రజాసేవ చేయగలనన్నారు. శ్రీ బి వీరాంజనేయులు వందనాలు చెప్పారు.

నాయుడుపేట బ్యాంక్

నాయుడుపేట సిండికేట్ బ్యాంక్ సిబ్బంది 19 తేది బ్యాంకుల జాతీయీకరణ ఆరవ వార్షికోత్సవాన్ని, తమ రిక్రియేషన్ క్లబ్ మొదటి వార్షికోత్సవాన్ని వుత్సాహకరంగా జరుపుకున్నది. మేనేజరు శ్రీ ఎ. నారసింహయ్య అధ్యక్షత వహించారు. ఫీల్డ్ ఆఫీసరు శ్రీ ఎం. శ్రీహరిప్రసాద్, డి. రాజగోపాలరెడ్డి, కె. అది నారాయణ, నల్లారెడ్డి వెంకటరెడ్డి ప్రభృతులు వుపన్యసించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ ఐ వి ఎం. కె గాంధి వార్షిక నివేదికను చదివాడు. చివరకు బ్యాంకు సిబ్బంది చక్కని నాటకాన్ని ప్రదర్శించింది.

బంగారునగలకోసం హత్య-ఏడునెలల తర్వాత అరెస్టు!

అత్మకూరుతాలూకా కల్లూరులో డిసెంబరు 22 తేది రాత్రి యాదాల నరసమ్మ అనే 70 ఏళ్ళ ముసలామె హత్య చెయ్యబడింది. ఆమె నిద్రిస్తున్న సమయంలో తలమీద కర్రతో దాడిచేసి, చేతుల్లోని నాలుగు సవర్ల బంగారునగలను దుండగులు దోచుకొని, శవాన్ని బావిలో పడేశారు.

ఏడునెలల తర్వాత హంతకుడు పట్టుబడ్డాడు. ఆ ముసలామెకెంతో నమ్మకంగా వుంటూ, ఆమెయిట్లానే పడుకుంటుండిన దారం సుబ్బన్న అనే బంధువు ఈ హత్య చేశాడని పోలీసు కేసు. ఆత్మకూరు సి.ఐ శ్రీ పి. సత్యనారాయణ జూలై 18 తేది హంతకుణ్ణి అరెస్టు చేశాడు.

మేము-మీరు

(2వ పేజీకొరవ)

తికమక ప్రశ్నాపత్రానికి పరిహారం చెల్లిస్తారా?

మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులను తికమక పెట్టిన తెలుగుప్రశ్నాపత్రంగురించి, పరీక్ష జరిగిన తర్వాత వచ్చిన మొదటి సంచికలోనే 'మాటకారి' (జూలై 18) శీర్షికలో వివరంగా విమర్శించినందుకు అభినందనలు; ఫస్టియర్ డిగ్రీ విద్యార్థిగా నా కృతజ్ఞతలు.

పరీక్షహాల్లో ప్రశ్నాపత్రం తీసుకుంటూనే కొన్ని క్షణాల్లో యేమీ అర్థం కాలేదు కాసేపటికి బోధపడింది-సిలబస్‌లోలేని గద్యభాగంనుంచి ప్రశ్నలిచ్చారని! ఒక ప్రశ్న గద్యభాగంలోనిదని 'మాటకారి' చదివిందాకా తెలియలేదు.

సమగ్ర వ్యాఖ్యకు మూడు పద్యాలు రాయిస్తే బాగుంటుందని వ్రాశారు; కాని అరెల్ల పరీక్షల్లోను, మాడల్ పేపర్లలోనూ రెండు పద్యాలే యిచ్చి ఒక్కటి వ్యాయమన్నారు. ఈ పరీక్షల్లోకూడా అలాగే అడిగారు.

పద్యపాదం సరిగ్గా యిచ్చుంటే, ప్రస్తారవృత్తం నిర్ధారించడం సులభమే. అట్లా యివ్వకపోవడంవల్ల, చందస్సు బాగా తెలిసిన విద్యార్థులుకూడా సరైన జవాబు వ్రాయలేక పోయారు. అలంకారానికి సంబంధించిన ప్రశ్నకూడా తలతోకా లేకుండా వుంది.

ప్రశ్నాపత్రం యిచ్చింది యివరైనా, ఈ విషయంలో పూర్తి బాధ్యత విశ్వవిద్యాలయంవారిది. 75 మార్కులకు పేపర్లు దిద్దడమేకాకుండా, విద్యార్థుల గందరగోళం పట్టించినందుకుపరిహారంగా పత్రాల్లో ఉదారంగా వుండాల్సిన నైతిక బాధ్యతకూడా విశ్వవిద్యాలయంమీదవుంది.

నెల్లూరు - తిక్కవరపు సుకుమార్‌రెడ్డి

కె.వి.ఆర్.కు స్మృత్యంజలి



శ్రీ కలవకూరు
వెంకటరెడ్డి
(కె వి. ఆర్.)

మరణానికి చింతిస్తూ,
వారి కుటుంబానికి
మా ప్రగాఢ సానుతాపాన్ని
తెల్పుతూ వారిఆత్మకు
భగవంతుడు శాంతిని
ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము

మేనేజ్‌మెంటు, వర్కర్లు

నెల్లూరు రిట్రెడింగ్ కంపెని,
ఫ్యాక్టరీ: పాలిటెక్నిక్ ఎదురుగా
నెల్లూరు
(ఫోన్: కోవూరు 94).

శ్రద్ధాంజలి

మిత్రులు, శ్రేయోభిలాషి, మరియు నెల్లూరుజిల్లా బస్సు యజమానుల సంఘాధ్యక్షులు అయిన కె.వి.ఆర్. అకాలమరణమునకు చింతించుచున్నాము. వారి ఆత్మకు శాంతికల్గుగాక

ఎఱ. రమణారెడ్డి,
ఎఱ. రామసుబ్బారెడ్డి బి ఏ
ఎస్. ఆర్. పురం బస్ సర్వీసు
15/818, జేమ్స్‌నగర్, నెల్లూరు.



నమ్మకమైన చికిత్స

నపుంసకత్వము, నరములు బలహీనత, అంగము దిన్నదై విగళగిసోవుట, శీఘ్ర స్ఖలము, వ్యర్థ స్వప్నము, వాస్తప్రయోగం, శుక్లనష్టము, సుఖ వ్యాధులు, మేహమువలన సంభవించిన ధాతు నష్టము, ధాతుపుష్టికి మాసిక్యములను అనుభవ సిద్ధమైన శాస్త్రీయ చికిత్స. అధునిక యంత్రపరికరములతో ప్రత్యేక చికిత్స.

— పోస్టుద్వారాకూడ చికిత్స చేయబడును —

డా॥ Md. కరీముల్లా, (సెక్స్ స్పెషలిస్టు)
రంగనాయకులపేట - (ఇనకడొంక) - నెల్లూరు - 524001.

యేలం తేది మారింది

18-7-75తేది జమీందారైతు పత్రికలో ప్రకటించిన నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామివారి యింద్లస్థలాల యేలం 21-7-75 తేదినుండి 27-7-75తేదికి మార్చబడినది. ఎల్లరు గమనించ ప్రార్థన.

ఆసం వెంకటరెడ్డి
(సివిలసరఫరాల మంత్రి)
మేనేజింగ్ ట్రస్టీ

Edited, Printed and Published by N Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.